ఆంధ్ర సేఫ్
కంపెనీ
(H.O.) మద్రాసు
ఫోన్ నం. 1441
2002
వెంటనే సంప్రదించండి

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మహాభృంగరాజ
తైలము

శుక్రవారం 14-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

రష్యాను యుద్ధంలోకి దింపాలని చైనా అల్బేనియాలు ఎత్తుగడ

సోవియెట్ ప్రధాని క్రుశ్చేవ్ ఖండన

పరస్పరవిశ్వాసం అవసరమని ప్రకటన

మాస్కో, డిసెంబరు 13:

చైనా, అల్బేనియాలు యుద్ధోన్మాదాన్ని రష్యా ప్రధాని క్రుశ్చేవ్ నిన్న సుప్రీం సోవియట్ ప్రసంగంలో తీవ్రంగా ఖండించారు. ఈ వీర "విప్లవవాదులు" రష్యాను క్యూబా సమయంలో అమెరికాతో యుద్ధానికి దింపాలని ప్రయత్నించినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

"చైనా, ఏమిచెయ్యాలో ఏమి చెయ్యకూడదో మేము చెప్పడం లేదు ఎప్పుడు ఏమిచెయ్యాలోకూడా మేము వారికి చెప్పడంలేదు. అందువేత చైనాకూడా తన వ్యవహారం ఏమిటో తాను తెలుసుకొని వ్యవహరిస్తుందనే మేము భావిస్తున్నాము." అనికూడా క్రుశ్చేవ్ హెచ్చరించారు.

"అమెరికాతో యుద్ధానికి కత్తి గీసితే రష్యా నెట్టివుండేదని, కాని ఆ యుద్ధం [illegible] ప్రపంచంలో ఎన్నికోట్లమంది [illegible] బలికావుండేవారో అల్బేనియా [illegible], అల్బేనియాను బలపరుస్తున్న చైనాని గ్రహించినట్లు కన్పించడం లేదు. ఈ విషయాన్ని కూడా వారు [illegible] ఆలోచించి వుండవలసిందని క్రుశ్చేవ్ [illegible]

[illegible] అల్బేనియా వాళ్ళు, [illegible] ట్రాట్స్కీ [illegible] క్యూబా సమస్యపై [illegible] క్యూబా సమస్యపై [illegible] ఇంకా [illegible] ఇప్పుడు అల్బేనియా వాళ్ళు ఖండిస్తున్నారు. వారు క్యూబాసమస్యపై ప్రపంచానికి తెల్లి ఆయన రష్యావం అభిప్రాయం తెలుపుతున్నారు" అన్నారు.

క్యూబాను పిడాంతాలకు, యుద్ధోన్మాదంతో అభేదం చెప్పడంవల్ల ప్రపంచం క్యూబాసమస్యపై పిడాంతి మేము పట్టుపట్టి వుండినట్లయితే అల్బేనియాలు, వారికి [illegible] పడుతున్న వారు గ్రహించలేక పోతున్నారని, ట్రాట్స్కీ తానుకూడా కార్మికవర్గ సమస్యల్ని, ఈ విధంగా పిడాంతిపరులుకూడా కార్మికవర్గం [illegible]

[illegible] ఇంకా ప్రపంచ యుద్ధాన్ని తెచ్చిపెట్టాలని చూస్తున్నారు" అన్నారు.

"వారివాదం ఏమిటంటే, అమెరికాతో సమస్యందుకు వీలులేదుట. అట్లా ఒకరికి ఒకరు సమన్వయం లేకుండా వ్యవహరిస్తే, ప్రపంచంలో ప్రజలకు విశ్రాంతిస్తే, ఇంకా గతి అంటూ వుండదు" అని శ్రీ క్రుశ్చేవ్ హెచ్చరించారు. చైనా అల్బేనియాల వాదాన్ని ఆమోదిస్తే, ప్రపంచ సమస్యల పరిష్కారానికి యుద్ధంతప్ప ఇంకోమార్గంలేదని అంగీకరించవలసి వస్తుంది" అన్నారు.

క్రుశ్చేవ్ ఈ సందర్భంలో నిరాయుధీకరణం, బెర్లిన్ మొదలైన సమస్యలను గురించి కూడా మాట్లాడారు. "బెర్లిన్‌లోవుండే కలవర బలాలు ఎటువంటివి అన్నదే ఇప్పుడు తేలాలి. అది తేలితే, ఈ సమస్య పరిష్కారం అవుతుంది. బెర్లిన్‌లో సమతి బలాల ఉనికికి రష్యా అంగీకరిస్తుంది. అని అక్కడ ప్రత్యేక కార్యాలయం నిర్మించ కాలం మేరకు వుండాలని రష్యా కోరుతోంది. కానిపాశ్చాత్య రాజ్యాలు నివాళ్ళు జర్మన్ సమస్యను పరిష్కరించుకునే నిర్ణయం, పట్టుదల రష్యాకు లేదంటున్నారు. వారు పొరబడుతున్నారు. జర్మనీ సమయంలో పట్టి శాంతిసంధి సాధ్యం కాని పక్షంలో, తూర్పు జర్మనీతో రష్యా శాంతి సంధి కుదుర్చుకుంటుంది." అన్నారు.

ఎంతో అవసరమైతేనే కొనండి
ధరలను అదుపులో పెట్టండి

శ్రీశైలం నాగార్జునసాగర్‌ల సంయుక్తజల విద్యుత్ పథకం

శాసనసభలో ఏ. సి. ప్రకటన: ఢిల్లీ కోరికపై శ్రీశైలం ప్రాజెక్టు నివేదికగూడా సిద్ధం

హైదరాబాద్, డిసెంబరు 13:

ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నేటి, సమర్థ నిర్వహణ దృష్ట్యా నేటి శ్రీశైలం, నాగార్జునసాగర్ జల విద్యుత్ పథకాలను సంయుక్త ప్రణాళికలో [illegible] రాష్ట్ర ప్రభుత్వం [illegible] గ్రామస్తున్నట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఆ. సి. కొండయ్య వరి యిద్దరు సభ్యుల ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ శ్రీశైలం నాగార్జునసాగర్ జలాల [illegible] శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రణాళిక ఉద్దేశించబడిందని అన్నారు. ప్రణాళిక రచనా సంఘానికి, కేంద్ర నీటి వనరుల విద్యుచ్ఛక్తి శాఖకు 1959 [illegible] ప్రణాళికను పంపినట్లు [illegible] ప్రణాళిక పంపుం జరిగిన [illegible] ప్రణాళికా సంఘం జనవరి [illegible] వెల్లడించారు. క్రితం పంపత్సరం జులైలో ప్రణాళికా రచనా సంఘానికి నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ పథకం ప్రణాళికను పంపామన్నారు

కమ్యూనిస్టు చైనాకు రష్యా మద్దతు

విదేశీ ఆయుధసహాయంవల్ల స్వాతంత్ర్యమే పోతుందని భారత్‌కు హెచ్చరిక

ఇంగితజ్ఞానంతో సరిహద్దువివాదాన్ని పరిష్కరించుకోవాలని హితవు

మాస్కో, డిసెంబరు 13:

చైనా-భారత సరిహద్దు వివాదంలో రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ చైనాను పూర్తిగా బలపరచడమేగాక, చైనా చేసిన యుద్ధకారణ ప్రతిపాదనల ప్రకారం సరిహద్దు సమస్యను "ఇంగిత జ్ఞానంతో" పరిష్కరించుకొనడం తగునన్న ధోరణిలో మాట్లాడారు.

రష్యా ప్రధాని నిన్న సుప్రీం సోవియట్‌లో మాట్లాడుతూ చైనా ఆ ప్రతిపాదనలను హృదయపూర్వకంగా హర్షిస్తున్నామని చెప్పారు.

అంతేగాక పాశ్చాత్య రాజ్యాల నుండి భారతదేశం ఆయుధాలను ఆత్మరక్షణకు సర్దిగహిస్తున్నాదానిని గూడా శ్రీ క్రుశ్చేవ్ ఖండించారు "ఆ సహాయాన్ని పుచ్చుకోవడం అంటే భారతదేశం సామ్రాజ్యవాదులు పన్నిన ఉరిలో చిక్కుకోవడమే అవుతుంది. స్వాతంత్ర్యాన్ని కోల్పోతుంది" అని విమర్శించారు.

పరిహరించు పరిస్థితి సోవియట్ ప్రభుత్వానికి ఆదరణీయ కలిగిస్తున్నదంటూ, సోవియట్ రాజ్యానికి స్వాతంత్ర్యం గెలుచుకున్న ఒక దేశానికిమధ్య పోరాటం నెలకొనటం యిదే ప్రథమమని శ్రీ క్రుశ్చేవ్ తెలిపారు. "ఈ పోరాటం ప్రచండ సంగ్రామంగా పరిణమించవచ్చు. సామ్రాజ్యవాదులు దీనిలోపడేశాచుకొని కూర్చున్నారు. అందువల్లనే భారతదేశానికి వారంతా ఆత్రంగా ఆయుధాలు పంపుతున్నారు" అని సోవియట్ ప్రధాని అన్నారు.

[illegible] ఉపసంహరించటం బలహీనతవల్ల చేసిన విమర్శించే వారు కొందరున్నారు. అయినా చైనా, భారతి వాయువులు అలాంటి పుల్లవిరుపుమాటలను పాటించక తమ వివాదాన్ని విజ్ఞతతో పరిష్కరించుకుంటూనారని సోవియట్ యూనియన్ అభిప్రాయపడ్డ.

[illegible] స్వీకరించి, యుద్ధాన్ని [illegible] వల్ల భారతదేశం, సామ్రాజ్యవాదుల వలలో చిక్కుపడే స్వాతంత్ర్యం కోల్పోతుంది" అని సోవియట్ ప్రధాని తెలిపారు.



లాంగ్‌లో సమావేశంలో పాల్గొన్న 6 రాజ్యాల ప్రతినిధులు. ఈ చిత్రంలో కనపడగా వున్నవారు: సుబంద్రియో (ఇండోనేషియా), నెవిన్ (బర్మా), శ్రీమతి పీమూవో (సింహళం), పీమూవో (కంబోడియా), అలీఫ్రీ (అరబ్ రిపబ్లిక్), అట్టా (లావో).

నేపాల్‌లో చైనా సేనలు

విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 12: నేపాల్‌లో అగ్రప్రాంతాలలోవున్న చైనాసేనలు ఇంకా అక్కడే వున్నప్పటికీ, పల్లెలకుచున్న సూచనలు కనపడుతున్నవని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. లడఖ్ నుంచి ఉపసంహరణల వార్త ఏమీ రాలేదన్నారు.

చెప్పారు.

చైనా పోదరులు యుద్ధవిరమణ ప్రతిపాదనలు చేసినప్పుడు యీ విషయాన్ని గూడా ఆలోచించారన్నారు.

సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించటానికి రష్యాపక్షమేనని ఆల్బేనియన్లు విమర్శించి ఉన్నారని చెప్పుతూ భారతదేశం గోవాను, ఇండోనేషియా, పశ్చిమ ఇరియన్‌ను విముక్తి చేసినప్పుడు రష్యా సమర్థించిందని శ్రీ క్రుశ్చేవ్ తెలిపారు. అయినా చైనాలో యూరోపియన్ వలసవాద అవశేషాలు-మకావో, హాంకాంగ్-చిలిచి ఉన్నాయనీ, చైనీయులు, వలసవాదులకు 'తిరలిపాత్ర'ని కాపాడే సమయం రాగలదనీ గూడా ఆయన అన్నారు.

సామ్రాజ్యవాదులు, క్యూబాపై తలపెట్టిన దాడిని విరోధించటం, సోవియట్ విదేశాంగవిధానం పాటించిన విజయాలలో ప్రముఖమైనదని సోవియట్ ప్రధాని తెలిపారు. అవిధంగా అణుయుద్ధప్రమాదం తొలగిపోయిందన్నారు.

శాంతియుత సహజీవన సిద్ధాంతాలను అనుసరిస్తూ, సోవియట్ యూనియన్ శాంతిపరిరక్షణకు సమస్త చర్యలు తీసుకుంటున్నది.

రెండవ ప్రపంచ సంగ్రామాన్ని నివారించిన సోవియట్ ప్రజలు, మళ్ళీ యుద్ధంఅంటే-అందులో ఏ అణుయుద్ధం ఏమిటో గ్రహించగలరని, అందువల్లనే యుద్ధం కోరరనీ ప్రధాని విశదంచేశారు.

సామ్రాజ్యవాదులు తమ యుద్ధ ప్రణాళికలను గురించి గొప్పలు చెప్పుకుంటున్నారంటూ, తమపై పంపించబడిన వైనికపాత్ర బలాలమీదికి ఒకవిద్యుత్ బాంబులన్నిటి పంపి వాటిని భస్మీపటలం చేయగల ఆయుధాలు రష్యావద్ద వున్నయని శ్రీ క్రుశ్చేవ్ వెల్లడించారు.

నేటి ప్రపంచ పరిస్థితికి శాంతియుత సహజీవనము, సమగ్ర నిరాయుధీకరణ పరిష్కారమార్గాలన్నారు.

మ్యాటినీతో ...
నేడు చూడండి/
శ్రీ సౌరభి స్టూడియోస్ చిత్రం...
ఆత్మబంధువు
డైరెక్షన్... రామకృష్ణ
నవయుగ
NVKR
Sarma

క్రీడాలోకం

వాలీబాల్ పోటీలకు ఆంధ్రజట్లు ఎన్నిక

గుంటూరు, డిసెంబరు 13: రామస్వామి జాతీయ వాలీబాల్ పోటీలకు శ్రీ ఎస్. కోదండరామయ్య నాయకత్వాన ఆంధ్ర వాలీబాల్ జట్టు ఎన్నికైనది. 10 మంది అటగాళ్ళతో జానియర్ టీముకూడా ఎన్నికైనది.

ఆటగాళ్ళ పేర్లివి:

సీనియర్లు: శ్రీయుతులు ఎస్. కోదండరామయ్య (కెప్టెన్-నందిగామ) మాత్యూస్ సత్యబాబు (వైస్-కెప్టెన్-గుంటూరు), పి.హెచ్. బుచ్చిరామయ్య, ఎమ్. శ్యామసుందరరావు, కె. వరాలేశ్వర్లు, కె. మూర్తిరెడ్డి, పి. యూసఫ్‌ఖాన్, పి. వి. రమణరావు, పి. నుల్లి భాగ్యనాథరావు, జి. ఎస్. ఆర్. కృష్ణయ్య, జి. గోవిందన్, పి. బాబూరావు, మహమ్మద్ కాశీం.

జానియర్లు: టి. వి. సూర్యనారాయణ, విజయరావు, అన్వారీ పర్వీన్, సత్యకుమార్ సింగ్, ఎస్. నాగభూషణం, పోనయ్య, దేవానందం, ఏ. రహీంఖాన్, ఎస్. వెంకటరావు, ఏ. పాంబళిరావు.

బెంగుళూరులో జాతీయ ఫుట్ బాల్

మొదటిరోజున ఆంధ్ర - ఢిల్లీ మ్యాచి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

బెంగుళూరు, డిసెం 12: పూర్వపు ఛాంపియనులైన ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ జట్ల మధ్య పోటీతో 19 వ జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ (సంతోష్ ట్రోఫీ) పోటీలు యిక్కడి ప్రకటిరవ స్టేడియమ్‌లో డిసెంబర్ 28 వ తేదీన ప్రారంభమౌతాయి.

మైసూర్ రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షులు శ్రీ వి. కె. గోవిందరాజులు పోటీలకు ముందటిరోజు 17 ట్రయిల్స్ మ్యాచీలు ఎంపికచేయడానికి జరిగాయి. పరిస్థితి ఏర్పడినందున ఆంధ్రజట్టు, అస్సాం, బీహార్ మధ్య పోటీ ఉపసంహరించుకోవలసి వచ్చింది.

నిజానికి పోటీలకు రైల్వేతో పాటు 14 టీములు పాల్గొంటున్నవి. ఒక వారంరోజులపాటు యిక్కడ శిక్షణ పొందే నిమిత్తం రైల్వేస్ జట్టు డిసెంబరు 16 వ యిక్కడకు వస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ పోటీలో గెలుపొందిన టీము డిసెంబరు 25 వ రైల్వేస్‌తో పోటీచెయ్యవలసి వున్నది.

జనవరి తొమ్మిదవ తేదీన ఫైనల్ పోటీ జరుగుతుంది.

జనవరి 5 వ ఆసియా ప్రిడోల్స్ వ ఫుట్‌బాల్ పోటీలకు, గవర్నర్ ఎలెవన్ జట్టుకు ఎగ్జిబిషన్ పోటీ జరుగుతుంది. దానిపై వచ్చే ఆదాయం రక్షణనిధికి పోతాయి. ఆ అఖిలభారత జట్టులో యూసఫ్‌ఖాన్, అప్పల్ వుండగలరు.

హైదరాబాద్ పోటీ

హైదరాబాద్, డిసెంబరు 12:— మూడవ అఖిలభారతి నిజాం గోల్డ్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంటు, చెంబుకొరకులో జాతీయ ఫుట్ బాల్ పోటీలు పూర్తికాగా యిచ్చటి పోలీస్ స్టేడియమ్‌లో జరుగుతాయి. ఈ టోర్నమెంటుపై ఆదాయం రక్షణనిధికి కర్పిస్తారు.

నందిగామలో బాడ్మింటన్ పోటీలు

నందిగామ, డిశం 12: శ్రీ బాలాజీ బాలీ బాడ్మింటన్ ఆటల పోటీలు నందిగామ (కృష్ణాజిల్లా)లో 1968 జనవరినెల 2 వ తేదీనుండి కృష్ణా, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సంబంధించి నంతవరకు నిర్వహింపబడును.

ప్రవేశ రుసుములు పంపుటకు ఆఖరు తేదీ: 25-15-62, డ్రా వేయు తేదీ: 28-12 62 ప్రారంభం: 4-1.63.

రెండు ప్రత్యేక రజత పాత్రలు విజేతకు చూపిన ఆటగాండ్రకు బహూకరింపబడును.

బిడికోవారిల విద్యమ శాలలు

సిబ్బందికి శిక్షణ పథకం తయారు

న్యూఢిల్లీ, డిశం 11: బిడికోవారిల విద్యమ శాలలు నడిపే సిబ్బందికి విద్యాప్రద శిక్షణ, వారిపనికి సంబంధించిన ప్రధానసూత్రాలు గురించి పనికార్యక్రమాన్ని వివరించడానికల పనికార్యవర్గ జాతీయ సలహామండలి రూపొందించింది. దేశంలోని వివిధ పట్టణాలలో 200 బోధనశిక్షణశాలలు, 4 వేల చిల్లర గుడికాణాలు, తెరవాలని వుద్దేశిస్తున్నారు.

4 వేలమంది అమ్మకపుదారులు, 4 వేలమంది మేనేజర్లు, 200 మంది అక్కౌంటెంట్లు, 200 మంది ఎగ్జిక్యూటివ్ అధికారులు 15 మంది జాయింటు రిజిస్ట్రార్లు శిక్షణ పొందడానికి వీలుగా పథకం రచించారు. ఈ నెల మూడవవారంలో మద్రాసులో లేదా బొంబాయిలో రెండు వారాల పాటు కొద్దిమందికి స్వల్పకాలిక శిక్షణ ఇస్తారు. మిగిలినవారికి వచ్చేనెలలో ఇస్తారు.

గోపాలరావు జట్టు గెలుపు

కావలి క్రికెట్

కావలి, డిసెంబరు 12: తొమ్మిదవ వేదిన యిచ్చటి కాలేజ్ గ్రౌండ్స్‌లో శాస్త్రి ఎలెవన్ టీముకు, గోపాలరావు ఎలెవన్ టీముకు జరిగిన క్రికెట్ పోటీలో రెండవజట్టు ఏడు వికెట్లతేడాతో గెలుపొందినది.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

శాస్త్రి జట్టు: 125 (పంకజ్ రాయులు 59, పుల్లయ్య 36; కుటలయ్య 34 పరుగులకు ఐదు వికెట్లు. ఏ. గోపాలరావు 48 పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు.)

గోపాలరావు ఎలెవన్: మూడు వికెట్లకు 127.

(సుధాకరరెడ్డి: 88 నాట్ ఔటు కాలేదు సరవింపారావు 18; జి. వి. సుబ్రహ్మణ్యం రెండు వికెట్లు, ఏ. వి. ఎస్. శాస్త్రి ఒక వికెట్ నష్టపరిచారు.)

"అహింసాంతరస్థితిలో సత్యం అహింస అంతే లాభంలేదు"

యుద్ధకృషికి దేశకాలమాన పరిస్థితులు గమనించి వ్యవహరించాలని శ్రీ అల్లూరి

చైనా దురాక్రమణ ఖండన తీర్మానంపై పరిషత్ చర్చ: ప్రత్యేకం రక్షణ పన్ను విధించవచ్చని సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 12: దేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా యుద్ధకృషికి విధానాలు ప్రజల స్వేచ్ఛకు భంగము వస్తుందనే దృష్టితో గాకుండా దేశకాలమాన పరిస్థితుల గురించి వ్యవహరించాలని, సత్యం అహింస అని కూర్చుంటే లాభము లేదని శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు యివ్వాళ ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్‌లో చైనాదురాక్రమణ ఖండన తీర్మానముపై మాట్లాడుతూ చెప్పారు.

పభాధ్యక్షులు శ్రీ రూడపాటి హనుమంతరావు సమావేశానికి అధ్యక్షతవహించారు. శ్రీ అల్లూరి కమ్యూనిస్టుల తత్వరీతి, వారి సిద్ధాంతాలు చూస్తే యింతేకదా అనిపిస్తుంది అని ప్రభుత్వము వారిపై తీసుకున్న చర్య సమంజసమని పరిగణించారు.

శ్రీ అల్లూరి తమ ప్రసంగము లో యిలా చెప్పారు: "చైనా దురాక్రమణకు సంబంధించి ఎంత చర్చలు చేసినా, యీ దేశములోనే గాక ప్రజాస్వామ్య దేశాలన్నిటిలో గూడా భిన్నాభిప్రాయాలేమో కలవు. చైనా శాంతి కోసమే కలవాడి, ఒక మిత్రదేశానికి ద్రోహము చేసినది. అంతర్జాతీయ న్యాయప్రవర్తనకు, సంప్రదాయాలకు చైనా విధంగా కళంకము తెచ్చినదో ముఖ్యమంత్రి చెప్పినారు. నేను మాటికి మారుపాటు దానిని బలపరుస్తున్నాను. పతితమైన యాయకులు శ్రీ మహమ్మద్ నుహీద్దీన్ చెప్పినదానితో ఒక్క భాగములో తప్ప మిగతా భాగాలన్నిటితో ఏకీభవిస్తున్నాను; వారిని అభినందిస్తున్నాను. చైనా వహించిన పాత్ర చరిత్రలో ప్రధాన ఘట్టముగా పరిణమించింది. ఏ దేశాన్నయితే ఏకాకిగా వుండకుండా, ఏ దేశానికయితే సర్వత్రిత్యము కావాలని భారతదేశము పనికులాడిందో, ఏ దేశము తో అయితే మిత్రత్వముతో పెనవేసుకొని వచ్చినదో, అట్టి చైనా భారతపై చేసిన దురాక్రమణ ప్రపంచచరిత్రలో దేనికీ పాటిదగదు.

మనము 200 ఏండ్లు దాస్యము అయినాక స్వరాజ్యము సాధించుకొని మన పేదరికాన్ని బాపుకోవడానికి ప్రణాళికలు అమలు చేసుకుంటున్నాము. మూడు పథకాలు ఇప్పటికే ఎన్నికల జరుపుకొని ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసుకోవడానికి మనదేశము కృషి సాగిస్తుంది. శాంతి కోసుకు ప్రజాస్వామ్య దేశము. పత్యేక హింసల పుకారులపై పోతూ వుంటే చైనాపక్కనుంచి బెల్లు పోటు పోటు పొడిచింది. అది బెల్లుపు పేలే గాదు బందిపోటు తనమది. ఎర్రజెండా క్రింద రాజ్యము నెరపుతున్న దేశము చేసిన దుర్ఘాయిత్యమిది. మొదట బందిపోటు దిగినట్టు తిగాదా యేవన్నారు. పండిట్ జీ గూడా, గాంధీగారు హిమాలయమంతటికి తప్పు చేశానని తిప్పించుకున్నారు. నా ప్రభుత్వం తప్పు చేసినదని చైనా యింత దండయాత్ర చేస్తుందని అనుకోలేదు అని పండిట్ నెహ్రూ చెప్పి విలపించారు. అట్టి పొరపాటు, దేశభక్తి, నిజాయితీ వారికుంది. అది కుంతిపుత్రుడు అంటే అందులో కొనవలసినదేమీ లేదు.

చైనా దండయాత్రవల్ల జాతిలో ఒక కొత్త పొంగువచ్చింది. 20, 32, 41, 42 సంవత్సరాలలో రాని పొంగు ప్రజలలో వచ్చింది. అప్పటికంటే మించిన త్యాగాలకు ప్రజలు పంచిన మైనారు. కుల మత వర్గ వర్ణ విభేదాలు లేకుండా పక్షి భేదాలు పక్షి తిమిరచి పోయి ఏకమైనారు. కష్టపడి సంపాదించిన సొమ్ము, నగలను, కన్నబిడ్డలనుసయితం దేశరక్షణకు అర్పణ చేస్తున్నారు. దేశం దేశం యావత్తు ఒక్కుమ్మడిగా త్యాగము చేయడానికి ముందుకు వచ్చినది ఇంతటి విపత్కర సమయముమరో కలిలేదు. ఈ ఆపదలో అమెరికా, బ్రిటన్ మున్నగు దేశాలు ఉదాత్తతమ వ్యక్తముచేసి ప్రజల ప్రశంసకు పాత్రమైనవి. గట్టిగా అట్టి దేశాలకు కృతజ్ఞత చెబితే కమ్యూనిస్టుపార్టీ దేశభక్తికి ఎక్కడ లోపము వస్తుందని అనుకుంటుందో, దేశము ఏమనుకుంటాడో అనుకోవడము పొరపాటు. పదిపన్నెండు ఏండ్లుగా ఆ దేశాలగూర్చి మనము మంచిమాట చెప్పలేదు. అటువంటప్పుడు యీ సమయములో వారు మనఅండకు వచ్చారంటే వారు చూపినది ఉదాత్తత, రాజనీతిఅంటారు. రాజనీతిమాత్రమే కాదు. ప్రశంసార్హమైన విషయము.

ఇక చైనా సామ్రాజ్య కాంక్షనో ఇనుపబూట్ తొడిగి వారిని ఏమనాలి. 12 ఏండ్లు యుద్ధములోనే ఆ దేశము మునిగివున్నది. మన గోడ ప్రక్కకు గూడా తోడ్లు పేశారు. వారిదేశము తిండివున్నా లేకపోయినా డబ్బుతో దండయాత్ర చేయడానికి ఫిరంగులకు ఆయుధాలకు వెచ్చించారు. అట్టి దేశము దండయాత్రవచ్చి, అమెరికా పహారాయము మనము పుచ్చుకుంటే వారివంట చెడుతున్నారని అనేవారు ఉన్నారు. మనకేమి ఆయుధాలు కొంత తిక్కుపగవున్నా శౌర్య ధైర్య సాహసాలతో, ఆయుధాలు లభిస్తే విదేశాలకి తీసిపోదు. మనకు మద్దతు యిచ్చేవారి ప్రశంసించవద్దు అనేవారిని సమర్థించడము ప్రమాదకరము."

"అటువంటి గురాక్రమణ జరిపిన దేశములో రాజీచేసుకోము అని దేశము వాణిని, ప్రజావాణిని పండిత నెహ్రూ ప్రతిధ్వనింపచేయడము సంతోషకరము. అయిన పుట్టుకపోగు. ప్రాణిధర్మంలో సంపంతో త్యాగం చేశారో రక్షణకోసం అంతత్యాగము చేయాలగు. ఇంతిట్లో చైనా ఏకపక్షముగా యుద్ధవిరమణను చేసినది. అసలు వారిది చేయడానికి కారణము ఒకటి ఉంది. మనది శాంతి కాముక దేశమని సామ్యవాది కృతజ్ఞతను నెరవేర్చదలచిన ప్రజా సామ్యవాద దేశమని వారికి తెలుసు. ఆసియాలో నాయకత్వము భారత్ పొందనున్నదని వారికి తెలుసు. ఇలా చేసి చిన్నదేశాలను మావెల గొట్టాలని చైనా చేసింది యీ ఎత్తు. తిరుపతి వెళ్ళి చిన్న దేశాలపై శాశ్వతి ముగ చేసుకోవాలని అయితే మైనారు.

చైనా తినవడక చెప్పలేక తిప్పలాగా హైదరాబాద్ వరకు, మద్రాసు దాకా గూడా పోతుందని భావించారు. అయితే దేశమంతా ఒక్కటి పలే నిలిచారు. అమెరికాకు పరికి దుక్కి దురుగదా వారు పరి అండకు వస్తారా అనుకున్నారు. అయితే వారు అదరాబాదరా పంపిన సహాయము వారికి ఆశ్చర్యాన్ని కలుగజేసినది. ఇక ఒక కమ్యూనిస్టు దేశము మరొక కమ్యూనిస్టు దేశముతో పోరాడుతుం దనుకోవడము భ్రమ.

ఇక భారతి కమ్యూనిస్టుల ఆరెస్టు విషయములో కొన్ని కారణాలు వున్నాయి. చరిత్రకు మరుగవ వీలులేదు. 1942 లో ద్వితీయ సంగ్రామము వచ్చినప్పుడు మొట్ట మొదట యిది హామ్రాజ్యవాది యుద్ధమని దానికి వ్యతిరేకముగా భారతదేశము బ్రిటిష్ పై పోరాడాలని, గాంధీగారు అందుకు సిద్ధముగా తలపడి వెళ్ళగ్రేమముగా తీర్మానించినది కమ్యూనిస్టుపార్టీ. గాంధీని ఖండించారు. వారు చెప్పినది కొనుక్కున్నదని చేసు సుముఖులుగా బాంబేవారి మన పోరాటాలు కొనసాగించారు. ఇంతలో రష్యా వారి పక్షాన పోరాడుతూ యీ వారు చైనాగూర్చి భిన్నాభిప్రాయము వేరు అభిప్రాయము కలిపించింది అన్నారు గాని అప్పుడు చేసిన మొట్టతీర్మానము ముక్కలు ముక్కలైపోయినది. నెహ్రూ, గాంధీ, సుభాస్ చంద్రబోస్ జపాన్ వారి ఏజెంట్లని పంచమాంగ దేశమని యీ కమ్యూనిస్టులు రూపించారు. బోసును టోజో బూటువాకుతున్న కుక్కగా వారి అభివర్ణిస్తుతికలో ప్రకటించారు. బోసు జపానువారి గులామని, దేశమువకు తిరిగివస్తే దండెలలోగాక గుండ్లతోస్వాగతిమిహామని వారి పత్రిక వ్రాసింది. మేము 12 ఏండ్లు జైలులోవున్నాము. పొరపాట్లకు లంటే మాకు ప్రేమఉంది. పొరపాట్లకోసం స్వేచ్ఛకోసం మా హృదయంలోంచి రక్తాన్ని యిస్తాము. నిన్నముఖ్యమంత్రి చెప్పినట్టు ప్రేమకన్నా, జీవకారుణ్యముకన్నా దేశప్రేమ గొప్పది."

"రష్యా చైనా తూర్పు యూరప్ దేశాలు పెట్టనైనా తీసుకోండి. ఒకింత అనుమానము వుంటే చాలు ఆ మనిషిని ప్రాణాలతో బ్రతికిస్తారా? పార్టీలో ఉండనిస్తారా. మన ప్రభుత్వము తీసుకున్నచర్యను విమర్శించే హక్కు కలిగివున్నది. మాది సుశిక్షితమైన పార్టీ అని మాకు తెలుసుగదా అని ప్రతిపక్షాయకులు అన్నారు. అదే గమనించాలి. అంతటి సుశిక్షితమైన పార్టీ గనుకనే ఆ పార్టీలో వుండేసభ్యుల మనస్తత్వము తెలిశాక మీరు చైనాపై అభిమానము గల వ్యక్తులపై 'ఏమి నర్యతీసుకున్నారో' క్రిందివరకు కమ్యూనిస్టులు ఏమంటున్నారు. ఏమి రక్షణరాష్ట్రాటకూడ రక్షణ అని యీ మాటలు రాజకీయ విజ్ఞానముతో చెబుతున్నవి గాదు. ఇలా మాట్లాడటము మీకు మంచిదిగాదు. మీ పార్టీకి మంచిదిగాదు. బహిరంగముగా ప్రభుత్వాన్ని బలపరచుడము దేశాన్ని బలపరిచడమే ప్రభుత్వములో విశ్వాసము వెల్లడించడమే. దేశములో విశ్వాసము వెల్లడించడమే. కమ్యూనిస్టుపార్టీ సభ్యులను అరెస్టు చేయగూడదనడము సబబుగాదు. చైనా అభిమానులను, ప్రభుత్వానికి అనుమానము ఉన్నవారిని అరెస్టు చేశారు. చైనా ఏజెంట్లు అయిన వారిని నిర్దాక్షిణ్యముగా అణచివెయ్యాలి.

కమ్యూనిస్టుపార్టీ పత్రిక ఒకటి మన రాష్ట్రములో చైనాపై భారతదేశరక్షణ అని కేకిక యిచ్చింది. దీనితో కమ్యూనిస్టులు, వారి మానసిక తత్వము వ్యక్తమవుతోంది. ఇప్పుడు ప్రభుత్వము కమ్యూనిస్టు పక్షము పైన దర్యతీసుకోలేదు. పత్రిక వాక్ స్వాతంత్ర్యాలు ఉన్నవి. ఎవరి స్వేచ్ఛ పోయినదో అమెరికా ఇంగ్లండులను ప్రశంసించిన వారిని వాగు తిట్టింపతిట్టు. నెహ్రూ దక్షిణపక్షమువారి వత్తిడికి లొంగిపోయారని ఒక కమ్యూనిస్టు పత్రికలవారు మన అండకువచ్చి శాంతిని ప్రజాస్వామ్యాన్ని గౌరవాన్ని కాపాడినారు.

ఇవ్వాళే వారా లెటస్ విధానము వుండవచ్చు. ఆ చరణలో దానికి తావు లేదు. ఎంతపరకు ప్రయోజనము తిలస్థ విధానమువల్ల ఉంటుందో అంతవరకు దానిని ఎందుకు కొనవాలి. ఎప్పుడు లాభించకపోతే అప్పుడు నెహ్రూ దానిని వదలివేసినట్లు ఆలి మన ముఖ్యమంత్రి అన్నారు. నెహ్రూ ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే వ్యక్తి. హైదరాబాద్ విభిజనకు, వారు వ్యతిరేకము. పనియము వచ్చినప్పుడు దానికి అనుకూలమైనవారు. ఆంధ్రప్రదేశ్, ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆలిలో అంతే సుముఖులుగారు. వ్యతిరేకభావము కల్గివున్నారు. నూటికి నూరుపాళ్లు ప్రజా సామ్యవాది గనుక ప్రజాభిప్రాయాన్ని అమలుచేసి ప్రతిబింబించారు. బలపరచారు. మనదేశములో కమ్యూనిస్టులలో ఒకభాగము రష్యామి బలపరిచేవారు మరొకభాగము చైనాను బలపరచేది. రష్యా యీ వాటికి ఎటూ మొగ్గలేదు. రష్యా లేవు ఎటు ఎలా మొగ్గుతుందో. ఏ నిముషానికి ఎటు అవుతుందో ఎవరి జనకాల ఎవరు ఖంటారో, ఎవరు మిత్రులవుతారో ఎవరు చెప్పగలరు?

నిన్నటిదాకా దెబ్బలుతిన్నవారు మిత్రులవుతున్నారు. నిన్నటిదాకా మిత్రులనుకున్నవారు శత్రువులు అవుతున్నారు. మనము వెంట పడుకొని తిరిగిన చైనా దేశాలు మనకు రాజనీతిని బోధిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ స్వభావము ఏమవుతుంది? ప్రాపాలలో చైనా వైఖరిగూర్చి ఒకవాడు ఒక విధముగా మరొకవాడు మరో విధముగా రాస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ భారతదేశ వైఖరిని బలపరచినది అంగా చేసేవుంది. ప్రావాదులు గూడా యీ పక్షము జవాబిచ్చివుంటే ప్రశంసించి వుండేవాడిని.'

"అంతర్జాతీయ కమ్యూనిజం స్వభావము మనకు తెలుసు. రెండు ఎర్రజెండాలు పోరాటము చేస్తాయని బిత్తరకము వాడుకోలేదు. ఇప్పుడు జరిగిన యుద్ధ విరమణ యుద్ధముకన్నా ప్రమాదమైనది. ఇది ఒక రాజకీయపుటెత్తు. మోసకారితనగారు. రష్యా వత్తిడివల్ల యిది చేశారంటే నేను నిర్వచించను. టిటోరూపములో రష్యాను చైనా, అల్బేరియా రూపములో చైనాను రష్యా గోడదాటుకోలేవు. కృష్ణదేవకు మాదిరి ముసుగులో గ్రుడ్లలాట జరుగవచ్చు. రెండు ఎర్రజెండాలు పోరాటము చేస్తాయని ఎవరైనా భావిస్తే అది తప్పిదము కాగలదు. పోరాడుతుని చరిత్ర ఋజువు చేస్తుంది.

దేశరక్షణకు సర్వపక్షాలు సమిక్షించాలి. ఆంధ్రదేశము యితర రాష్ట్రాలనుపోలి నిన్న ముఖ్యమంత్రి చెప్పారు. కొద్దిగోప్పల్లో శాసనసభ్యులను పార్లమెంటు సభ్యులను విరళాల జనులను విషయంలో చర్చించబోతున్నారు. జాతి మటుమాయమైపోయేస్థితి వచ్చినప్పుడు వలలైయాభైలక్షలు ఎంత? ఇది సమద్రములో నీటిబొట్టుకన్నా చిన్నది.

విరళాల జనులలో కొంతనిర్బంధము వుంటే అది స్వేచ్ఛకు భంగము వస్తుందనుకోరాదు. అత్యవసర పరిస్థితిలో ప్రత్యేకపన్ను రక్షణ పన్ను వేయవచ్చు. దేశకాలమాన పరిస్థితులను గమనించి అవసరమైనకఠినచర్య తీసుకోవచ్చు."

స్వతంత్రపక్షపు వాయకుడు శ్రీ చేకూరి పరశురామవాయుడు దేశానికి వచ్చిన యీఆపదలో దేశమంతా ఒకటైనదని, ఇప్పుడు పార్టీ విధానాలుగాక, జాతీయ విధానాలు కావాలని ఉద్బోధించారు. దేశంకోసం ధన మానములను విశాలమైనముగా ఆయత్తముచేయాలని అన్నారు. ఈ ఆపదవస్తుందని కొమర్ ఏండ్లుగా చెబుతున్నామని చేకూటివారు అనగా ముఖ్యమంత్రి "మీపార్టీ పుట్టి 3 ఏండ్లు అయిందిగదా" అన్నారు. నాయకత్వం అంతికుపూర్వంనుంచి వుందని శ్రీ పరశురామనాయుడు అన్నారు.

శ్రీ సేర్వాని, జాతిఅంతా ఒకటయి శత్రువును ఎదిరించాలన్నారు. శ్రీ అబూయూసఫ్ చైనా రష్యా అనేవి ఒకే చెట్టుకు పుట్టిన రెండుపండ్లు అనీ, వాటిరంగు వేరయినా రుచి ఒకటేనని అన్నారు. మావో, చౌ-ఎన్-లై హిట్లర్ ముస్సోలినీల అవతారాలు అన్నారు.

శ్రీమతి భారతీదేవి రంగా: నేడు మన ముందున్న సమస్య కమ్యూనిజమా? ప్రజాస్వామ్యమా? అన్నదే. భారతదేశము చైనాదురాక్రమణను ఓడించిన వాడు, ప్రపంచములో ప్రజాస్వామ్య మనుగడకు ఆస్కారము ఉంటుంది. కేంద్రప్రభుత్వము, గతి నాలు లేకుండా పార్టీ పార్లమెంటులో ప్రతిపక్షము చేస్తున్న హేతుకలు పట్టించుకొని ఉన్నట్లయితే, యీ వాడు మనం యింతవస్తుపడేవారుగాదు. దేశ రక్షణకు మనం ఎంతో ధనం సేకరించాలి. అందుకు ప్రభుత్వ దురాశను పూర్తిగా తగ్గించాలి. పొదుపు ఉద్యమం పంతుళ్ళకు స్వస్తి

విద్యాశాఖ డైరెక్టరు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబరు 12. అత్యవసర పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఖర్చులను పొదుపు చేసేందుకు గాను తెలంగాణా ప్రాంతంలో పండల కొద్ది అధ్యాపకులను స్త్రీలను, పురుషులను కూడా ఉద్యోగాలల్లోంచి తీసివేస్తున్నారు.

ఈ అధ్యాపకులను అందరికి ప్రభుత్వం స్వంత ఖర్చులమీద శిక్షణ ఇప్పించి ఈ పండత్వరలే ఉద్యోగాలలో వేసింది.

ఇప్పుడు విద్యాశాఖ డైరెక్టరు తెలంగాణా ప్రాంతంలోని జిల్లా, విద్యాధికారులకు 1962 ఆగస్టు నుండి ఉద్యోగంలో చేరిన అధ్యాపకులను తొలగించవలసిందిగా కోరుతూ ఉత్తర్వులు జారీచేశారు.

దేశరక్షణ కార్యక్రమంలో పంచాయతీల కృషి

పంచాయతీ పరిషత్ హామీ

న్యూఢిల్లీ, డిశంబరు 11: దేశరక్షణ కృషిలో పాల్గొనవలసిన మార్గాలన్నిటిలో గ్రామ పంచాయతీలు, ఇతర పంచాయతీ రాజ్ సంస్థలు శక్తివంతమైన పాత్ర పోషిస్తాయని అఖిల భారత పంచాయతీ పరిషత్ హామీ నిచ్చింది.

పరిషత్ కార్య నిర్వాహక వర్గం, సర్వ ప్రతినిధుల సంఘం సంయుక్త సమావేశాన్ని జరిపాయి. చైనా దురాక్రమణను నిరోధించటంలో రష్ట్ర ప్రభుత్వాలు చేసే ప్రయత్నాలకు హృదయపూర్వక సహకారాన్ని అందజేయవలసిందిగా రష్ట్ర విభాగాలను, పంచాయతీలను, జిల్లా పరిషత్‌లను కోరుతూ పరిషత్ ఒక తీర్మానం చేసింది.

తమ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ఖర్చులకు ఏర్పాట్లు చేయాలని ప్రజల నెత్తిన బలాన్ని పమున్నతంగా వేలెట్టాలని పరిషత్ పంచాయతీలకు విజ్ఞప్తి చేసింది. ఉత్పత్తిని పెంచి నిత్యజీవితావసర వస్తువుల విషయంలో స్వయం సమృద్ధిని సాధించి ధరల పెరుగుదలను నిరోధించటానికి పాయపాయపడాలని కూడా విజ్ఞప్తి చేసింది.

రక్షణనిధికి విరాళాలను సేకరించటంలో పంచాయతీలు చురుగ్గా పాత్రను నిర్వహించాలని పరిషత్ [illegible] పరిపాలనా [illegible] పాయపడ [illegible] పటుంబాలకు [illegible] యతీలు కృషి చేయాలనిపరి [illegible] కోరుతూ తీర్మానంలో విన్నవించింది.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ:

బి. వి. ఎస్‌సి. పలితాలు

తిరుపతి, డిశంబరు 13: 19-2 డిశంబర్‌లో జరిపిన బి. వి. ఎస్.సి. (ఫైనల్) పరీక్షలలో క్రింది సంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

ప్రథమ శ్రేణి: లేదు.

ద్వితీయ శ్రేణి 2 మరియు 3 మాత్రం.

పరీక్షలో ఉత్తీర్ణులు: 4 నుంచి 6 9 నుంచి 14 మరియు 18 నుంచి 86.

ప్రిసెంట్సు మెడిసిన్: 14 57 నుంచి 11 మరియు 15.

మిల్ ఇన్ ప్రెక్ 5: 1 4 6 నుంచి 8 16 17 87 మరియు 78.

అనిమల్ హజ్ బెండ్రీ: 5 7 8 మరియు 12 నుంచి 17.

చాలా. ఎస్.సి.సి; ఎ.సి.సి.సి వృద్ధి పరచాలి. పైన్యములో యువకులు విరివిగా చేరాలి. ఎక్కువ ఉత్పత్తి చేయాలి అప్పుడే దేశరక్షణకు అవసరమయిన ఏర్పాట్లు చేసుకోగలము.

శ్రీ (శ్రీమతి లాజరస్ మాట్లాడుతూ చైనా దురాక్రమణను ఖండించారు. తీర్మానాన్ని బలపరచారు. శ్రీ ఎ. గురువారెడ్డి (కమ్యూ) మాట్లాడుతూ తమ పార్టీ జాతీయసమితి ఆమోదించిన తీర్మానాన్ని పభ్యులందరూ అరమరికలేకుండా బలపరుస్తారని, అమలు చేస్తారని హామీ ఇచ్చారు.

శ్రీమతి కమలకుమారి (కా) మాట్లాడుతూ దేశరక్షణలో స్త్రీలు నిర్వహించవలసిన పాత్ర ఎంతైనా వున్నదన్నారు. సైనికులకు కావలసిన ఉన్నిస్వెట్టర్లు, మొదలైనవి అల్లి పంపాలన్నారు. ధరలు అదుపులోవుంచి, రైతుకు న్యాయమైన ధర లభించేట్లు చూడాలన్నారు. శ్రీ ఎ. వీరారామరెడ్డి మాట్లాడుతూ చైనా దురాక్రమణ చరిత్రలో నే సాటిలేని అఘాయిత్యమన్నారు. దేశమంతటా నిర్బంధపెన నిశక్తిగల అమలు జరపాలని అయిన అన్నారు. శ్రీమతి షెజాన్నిసా బేగం, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, శ్రీమతి ఇల్లిందల సరస్వతిదేవిగార్లు స్త్రీలపాత్రను గురించి ఉద్బోధించారు.

క్రియయులు కీలం పిన్నారెడ్డి, వి. ఎస్. రామారావు, రామచంద్రారెడ్డి, కూర్మాచారి, నారాయణరెడ్డిగార్లు తీర్మానాన్ని పూర్తిగా బలపరచారు. శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ రాష్ట్రములో గన్నవరం మొదలైన పోట్లు చైనా నికశక్తిగల నిర్వరచాలని, రక్షణసామగ్రి ఉత్పత్తి కర్మాగారాలు నెలకొల్పాలని సూచించారు. మధ్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వము పొరపాటులకు సంబంధించి ఒకటి, రక్షణకోరకు మరొకటి-రెండు నిధులు ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ ఎం. రామారావు, శ్రీ ఎ. గురువారెడ్డి (కమ్యూ) మాట్లాడుతూ తమ పార్టీ జాతీయసమితి ఆమోదించిన తీర్మానాన్ని పభ్యులందరూ అరమరికలేకుండా బలపరుస్తారని, అమలు చేస్తారని హామీ ఇచ్చారు.

శ్రీమతి కమలకుమారి (కా) మాట్లాడుతూ దేశరక్షణలో స్త్రీలు నిర్వహించవలసిన పాత్ర ఎంతైనా వున్నదన్నారు. సైనికులకు కావలసిన ఉన్నిస్వెట్టర్లు, మొదలైనవి అల్లి పంపాలన్నారు. ధరలు అదుపులోవుంచి, రైతుకు న్యాయమైన ధర లభించేట్లు చూడాలన్నారు. శ్రీ ఎ. వీరారామరెడ్డి మాట్లాడుతూ చైనా దురాక్రమణ చరిత్రలో నే సాటిలేని అఘాయిత్యమన్నారు. దేశమంతటా నిర్బంధపెన నికశక్తిగల అమలు జరపాలని అయిన అన్నారు. శ్రీమతి షెజాన్నిసా బేగం, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, శ్రీమతి ఇల్లిందల సరస్వతిదేవిగార్లు స్త్రీలపాత్రను గురించి ఉద్బోధించారు.

క్రియయులు కీలం పిన్నారెడ్డి, వి. ఎస్. రామారావు, రామచంద్రారెడ్డి, కూర్మాచారి, నారాయణరెడ్డిగార్లు తీర్మానాన్ని పూర్తిగా బలపరచారు. శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ రాష్ట్రములో గన్నవరం మొదలైన పోట్లు చైనా నికశక్తిగల నిర్వరచాలని, రక్షణసామగ్రి ఉత్పత్తి కర్మాగారాలు నెలకొల్పాలని సూచించారు. మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వము పొరపాటులకు సంబంధించి ఒకటి, రక్షణకోరకు మరొకటి-రెండు నిధులు ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ:

బి. వి. ఎస్‌సి. పలితాలు

తిరుపతి, డిశంబరు 13: 19-2 డిశంబర్‌లో జరిపిన బి. వి. ఎస్.సి. (ఫైనల్) పరీక్షలలో క్రింది సంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

ప

కొలంబోసభ సమావేశం

ఢిల్లీ, పెకింగ్‌లకు సిరిమావో రాయబారులు వచ్చేవారంలోగా

శాశ్వత యుద్ధవిరమణకు కృషి: కొలంబో నుంచి ముందు ఒక అధికారిరాగల సూచన

కొలంబో, డిసెంబర్ 12: యుద్ధ విరమణ సుస్థిరతకు, సరిహద్దువివాద పరిష్కారానికి చైనా-భారత్‌లకు వైద్యుడగు సూచనలపై తటస్థ రాజ్యాల మహాసభ నేటిసాయంకాలం ఏకగ్రీవ నిర్ణయాలకు వచ్చింది. మూడురోజులపాటు యిక్కడ జరిగిన ఆసియా, ఆఫ్రికా తటస్థ షష్ఠరాజ్య మహాసభ నేటితో సమాప్తమైనది. మహాసభ ప్రతిపాదనను ఆయా ప్రభుత్వాలకు న్యాయంగా అందజేయడానికై శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఒక వారంలోగా ఢిల్లీ, పెకింగ్‌లకు వెళ్ళనున్నారు.

తీర్మాన వివరాలను బహిరంగం చెయ్యరాదని మహాసభ నిర్ణయించింది. అలా ప్రకటిస్తే తమ కృషికి ఆటంకాయం కలుగుతుందని మహాసభ అభిప్రాయపడింది.

ఈ ప్రతిపాదనలే ఉత్తమమైనవని కాని, అంతిమమైనవని కాని తాము భావించడంలేదని, సంప్రతింపులకు చైనా, భారత్‌లు మార్గం అన్వేషించేందుకు ఇవి ప్రతిపాదికలు కాగలవని భూతం తాము ఆశిస్తున్నామని వివిధ ప్రతినిధివర్గాల నాయకులు చెప్పారు. తమ తమ ప్రసంగ క్రమాలలో పేర్కొన్నారు.

ఇంతటితో తమ పని తీరిపోయినట్లు భావించరాదని, భారత్, చైనాలు సుఖాముఖి చర్చలకు దిగేందుకు కృషి జరిగించాలని మహాసభ ప్రకటించింది.

శ్రీమతి సిరిమావో బండారనాయకే యిలా అన్నారు:

"మేము రూపొందించిన ప్రతిపాదనలు తిరుగులేనివని మేము భావించడం లేదు. అంతిమ పరిష్కారానికి దోహదమిచ్చేవిగా వీటిని భారత్, చైనాలు పరిగణిస్తే మా దృఢ అభిప్రాయం.

"యుద్ధ విరమణకు ఉభయపక్షాలు అంగీకరించినవి. దానిని సుస్థిరం చెయ్యడం మా అభిమతం. ఉభయ దేశాలలో దేని ప్రయోజనాలు, గౌరవ మర్యాదలు దెబ్బతినని పరతులపై యుద్ధ విరమణ శాశ్వతం [illegible] కృషి [illegible] రానికి భారత్, [illegible] సంప్రదింపులకు ఉపక్రమించడానికి అవసరమైన వాతావరణం ఏర్పడగలదని మా దృఢవిశ్వాసం."

ఘనా విదేశాంగశాఖ మంత్రి శ్రీ వి. కె. ప్రాంప్లూ ప్రసంగిస్తూ మహాసభలో వివిధ దృక్పథాలు కొనవచ్చినప్పటికీ తుదకు ఏకగ్రీవ నిర్ణయానికి తాము వచ్చివుండడం భారత్, చైనాలకు ఉత్తేజం కలిగించగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

అంతిమ పరిష్కారంలో సహాయపడేందుకు ఘనా ఎల్లప్పుడూ సిద్ధమే నని భారత్, చైనాలు గమనించాలని కోరారు.

కంబోడియా నాయకుడు సిహనౌక్ మాట్లాడుతూ "బైటివారి ప్రమేయానికి చోటులేకుండా మీ సరిహద్దు వివాదాన్ని మీరే పరిష్కరించుకోవలసిందని వారికి సందర్భములో శ్రీ నెహ్రూ సలహా యిచ్చివున్నారు. చైనా-వివాదం విషయములోకూడా ఇదే ఉత్తమమైన మార్గమని నా అభిప్రాయం" అని అన్నారు.

భారత్, చైనాలు తిరిగి ప్రత్యక్ష సంబంధాలు నెరపుకొని సంప్రతింపులకు ఉపక్రమించాలని కోరిరి.

భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబాభావే మహాసభ ప్రతినిధులను అభినందిస్తూ సందేశం పంపారు. సంప్రతింపులకంటే మధ్యవర్తిత్వమే భారత ప్రజ అభిమతమై వున్నదని ఆయన అందులో పేర్కొన్నారు.

నిస్సైన్యమండల నిర్మాణం

కొలంబో నిర్ణయాలపై ఊహాగానం

కొలంబో, డిసెంబరు 13: తటస్థ రాజ్యాల మహాసభ ప్రతిపాదనలతో, శ్రీలంక ప్రధానినుంచి ఒక ప్రత్యేక ఉత్తరంను సింహళీ ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ఒకటేరెండు రోజులలో న్యూఢిల్లీ, పెకింగ్‌లకు ఢిల్లీలో పర్యటనమవుతుందని తెలుస్తున్నది.

మహాసభ సూచనలు వెల్లడికాకపోయినా నిస్సైన్యమండల నిర్మాణానికి ముఖాముఖి సంప్రతింపులకు సంబంధించినవని అనుకొంటున్నారు.

నిస్సైన్యమండల నిర్మాణానికి సంయుక్త అరబ్‌రిపబ్లిక్ లోగడ చేసిన ప్రతిపాదనకు కొద్దిమార్పులతోకొలంబో సభ కొత్తనూచన చేసిందంటున్నారు.

ఇతరదేశాల ప్రతినిధులు మహాసభ నిర్ణయాలను రాసడం పట్టకూడదని ప్రకటించారు.

మహాసభపై విమర్శలు

చైనా దురాక్రమణ జరిపిందన్న సత్యాన్ని కొలంబో మహాసభ పరిగణించలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఆసియాఆఫ్రికా పక్షాన్ని వ్యతిరేకించి మూలకందమైన సంధిశీల విధానాన్ని చైనా అతిక్రమించిందన్న విషయం లోకవిదితమే.

గతి సెప్టెంబరు ఎనిమిదవతేదీన భారతప్రాంతంపై చైనా జరిపిన ఘోర దురాక్రమణను మిత్రదేశాలు జ్ఞాపకంచేసి ఆక్షేపపూర్వకమైన పునఃపరిశీలన అవసరమనే కృషి చెయ్యగలదనే ఆశాభావాన్ని భారత అధికారవర్గాలు వ్యక్తంచేస్తున్నవి.

అంతర్జాతీయ సంబంధాలలో బలంవున్నవాడిదే రాజ్యమన్న తత్వం ప్రబలడాన్ని కొందరు ప్రతినిధులు ఖండించినట్లు తెలుస్తున్నది.

భారత విమానాలపై చైనా ఆరోపణ

విదేశాంగశాఖ ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 11: భారత విమానాలు, టిబెట్ అంతరిక్షతలాన్ని అతిక్రమించాయన్న చైనా ఆరోపణ, స్వప్రయోజనానికి వారు కొనసాగిస్తున్న దుష్ప్రచారంలో ఒక భాగమని భారత విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

టిబెట్ అంతరిక్షతలాన్ని ఉల్లంఘించినట్లు తెకింగ్ రేడియో భారత ప్రభుత్వాన్ని కొద్దిరోజులుగా నిందిస్తున్నదనీ, యీ ఆరోపణలు నిజమైనవిగా నిరూపించటానికి రకరకాల స్థలాలపేర్లు, వేళలు ప్రకటించిందనీ, అయితే ఒక్క భారతవిమానం గూడా టిబెట్ భూభాగాన్ని అతిక్రమించలేదనీ ఆయన స్పష్టం చేశారు.

పెకింగ్ నిరసన

పెకింగ్, డిసెం 11: భారతవిమానాలు నిన్న అక్రమంగా టిబెట్ ప్రాంతంలో ప్రవేశించాయని చెబుతూ చైనా విదేశాంగశాఖ, యిక్కడ భారత రాయబార కార్యాలయానికి ఒక నిరసన [illegible] అందజేసింది.



ఈ నెల 10 వ తేదీన డెహరాడూన్‌లోని భారత మిలిటరీ అకాడమీలో జరిగిన సైనిక విద్యార్థి విన్యాసంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉత్తమసైనిక విద్యార్థులుగా ఎన్నికైనవారికి పతకాలను బహూకరించారు.

వేంకటేశునికి వీరాలంకరణం

తిరుపతి, డిసెంబరు 10: భారత్‌పై చైనా జరిపిన దురాక్రమణ నెదుర్కొనేందుకు యావద్భారత ప్రజానీకం ఆకుంఠిత దీక్షితులై ఏకమైనవిలిచారు. సర్వస్వత్యాగం చేసేందుకు కూడా సిద్ధమైనారు.

దేశంలో ఏర్పడిన యీ పరిస్థితికి తగినట్లుగా ఏడుకొండల స్వామి, శ్రీ వేంకటేశుడు కూడా తమ బంగారు ఒరలోని ఖడ్గాన్ని కుడిచేత, ఎడమచేత డాలును ధరించి నిలిచారు.

ఒక వారంరోజులనుంచి ఏడుకొండల స్వామి, కండ్లు మిరుమిట్లుగొలిపేట్లుగా బంగారు, వజ్రజడా ర్యాలతో యుద్ధవీరునిగా అలంకరించారు.

కాశ్మీర్ సమస్య పరిష్కరణలో అమెరికా సహాయసహకారాలు

త్వరలో అమెరికా విదేశాంగశాఖ ఉన్నతాధికారుల సమాలోచనలు

వాషింగ్టన్, డిసెంబరు 12: కాశ్మీర్ వివాదపరిష్కరణలో భారత, పాకిస్తాన్ దేశాలకు ఏ విధంగా తోడ్పడాలి అన్నవిషయమై త్వరలో విదేశాంగశాఖ అధ్యక్షుడు ఉన్నతాధికారుల చర్చలు జరుగుతాయని అమెరికా అధికారులు నేడు ఇక్కడ వెల్లడించారు.

ఈ చర్చలలో పాల్గొనేందుకు పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ వాల్టర్ పి. మెక్‌కన్నాటే వాషింగ్టన్‌కు తిరిగివచ్చారు. న్యూఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ కెన్నెత్ గాల్‌బ్రైత్‌కూడా త్వరలో ఇక్కడకు వస్తారు.

అమెరికా భారత, పాకిస్తాన్ దేశాలు రెండింటికీ విన్నవించి, అవసరమైన వత్తిడి చెయ్యకుండా సమస్య పరిష్కారానికి తోడ్పడవలసి ఉంటుందని అధికారులు వివరించారు.

భారత-పాకిస్తాన్ మంత్రుల సమావేశం

ఈ 26 న రావల్పిండిలో ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 12: భారత-పాకిస్తాన్ దేశాలమధ్య మంత్రుల స్థాయిలో ఈ నెల 26, 27, 28 తేదీలలో రావల్పిండిలో సమావేశం జరుగుతుందని నేడు ఇక్కడ అధికారిత్వాన ప్రకటించారు.

అతరువాతి సమావేశాలు ఒకసారి భారతదేశంలో ఏర్పాటవుతే, మరొకసారి పాకిస్తాన్‌లో ఏర్పాటు అవుతాయి.

భారత ప్రతినిధివర్గానికి రైల్వే మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వం వహిస్తారు. కామన్వెల్త్ కార్యదర్శి శ్రీ జె. డి. గుణదేవియా, కాశ్మీర్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ శంకర్‌ప్రసాద్, కరాచీలోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి, విదేశాంగశాఖ అధికారులు శ్రీయుతులు బి. ఎల్. శర్మ, బి. ఎన్. చోప్రా, ఎ. ఎన్. చిబ్ ఈ ప్రతినిధులలో చేరుతారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఆదేశం పరిశ్రమల మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో నాయకత్వం వహిస్తారు. భారతదేశంలోని పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అగా హిలాలీ, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ నజీర్ అహమ్మద్ షఫ్‌ఖత్, విదేశాంగశాఖ అధికారి శ్రీ అగామహి, బ్రిగేడియర్ పీ జాదా ఈ ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు.

ఎర్రకాల్వ వరద నిరోధక పథకం

సాంకేతిక నివేదికపై పరిశీలన: ఏ. సి. వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 13: ఎర్రకాల్వ వరద నిరోధక పథకంపై కేంద్ర జలవిద్యుత్ సంఘంవారి సాంకేతిక నివేదిక రాష్ట్ర నీటిపారుదలల చీఫ్ ఇంజనీర్ పరిశీలనలో వున్నదని నీటిపారుదలల మంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేడు శాసనసభలో వెల్లడిచేశారు.

శ్రీ వి. సత్యనారాయణ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ పథకం నిర్వహణకు 50 లక్షల 5 వేలు ఖర్చు కావచ్చునని గూడా మంత్రి తెలియజేశారు.

"ఈ పథకం అమలుజరిగితే 9 వేల ఎకరాలకు మొదటిపంటకు, 4500 ఎకరాలలో మెట్టపంటకు వరద బాధ తొలగిపోతుంది" అన్నారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కేంద్రజలవిద్యుత్ సంఘం కొన్ని అంశాలపై నివరణలు కోరిందని, చీఫ్ ఇంజనీర్ పరిశీలన అనంతరం వాటికి సత్యుత్తరం అందజేస్తామని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

లాస్‌లోని భారత కాన్సులేట్ మూసివేత

గాంగ్‌టోక్ (సిక్కిం), డిసెంబరు 12. భారత ప్రభుత్వం ఈ 3 వ తేదీన చేసిన ప్రకటనకు అనుగుణంగా లాసాలోని భారత కాన్సుల్ జనరల్ శ్రీ అరవిందో జేవ్ కాన్సులేట్‌ను మూసివేసి ఈ వేళ గాంగ్‌టోక్‌కు బయలుదేరారు.

శ్రీ జేవ్ వెంట మరో ఇద్దరు కాన్సులేట్ సిబ్బంది ఉన్నారు. వారు 14 వ తేదీన ఇక్కడకువస్తారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రకు 225 వేల కదుళ్లు: మద్యనిషేధంపై కేంద్ర ఉత్తరం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12:— ఒక విడాదిలోగా తమ కదుళ్ళ కోటాలను వినియోగించకపోతే అవి రద్దు చేయబడతాయని తాము నూలువడికే మిల్లుల ఏర్పాటుకు కదుళ్ళను మంజూరు చేసినవారికి తెలియ జేశామని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి, శ్రీ ఎన్. సంజీవరెడ్డి వెల్లడిచేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ వారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు 2 వేల లక్షల కదుళ్ళు కేటాయించిందని తెల్పారు.

రాష్ట్రంలోని పట్టుకుటీరపరిశ్రమలకు గాని కంపెనీలకు గాని యిచ్చే కోటాల విషయంలో రాష్ట్రప్రభుత్వం కొన్ని సిఫార్సులు చేసిందని అందులో కేంద్ర ప్రభుత్వం 18 లైసెన్సులు జారీ చేయటం కూడా జరిగిందని వారు తెల్పారు. లైసెన్సులు యివ్వబడినవారికి నేటి వరకూ కదుళ్ళు సరఫరా చేయకపోవడం నష్టాలు కలిగించి బట్టలు కట్టించ బడలేదని వారు చెప్పారు.

మంగనీస్ ఎగుమతి

విదేశాలకు ప్రభుత్వవ్యాపార సంస్థ మూత్రమే మేంగనీస్ ఎగుమతి చేయాలనీ లేదనీ ఇతర వ్యాపారులకూడా ఎగుమతి చేయవచ్చునని కొనసాగితే వారు తమ పేర్లను ప్రభుత్వ వ్యాపారసంస్థలో నమోదుచేసుకోవాలని మంత్రి ఒకరి ప్రశ్నకు సమాధానంగా వెల్లడిచేశారు.

ప్రభుత్వం మేంగనీస్‌ను గనుల యజమానులనుండి కొనుక్కోవటం లేదని ప్రతి గని యజమానితోనూ వ్యాపార సంస్థ వేర్వేరు ఒప్పందాలు చేసుకుంటున్నదనీ సంస్థకన్నా పెద్ద ఎగుమతిదారులు యిచ్చే ధరలు లాభసాటిగా ఉంటే కొంతమంది గనుల యజమానులు వారికే మేంగనీస్‌ను అమ్ముతున్నారని మంత్రి తెల్పారు.

మద్యనిషేధం

రాష్ట్రమంతటా మద్య నిషేధం అమలుకు సంబంధించిన విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి లేఖ అందిందని ఎక్సైజు మంత్రి, శ్రీ ఎం. ఆర్. అప్పారావు శ్రీ గోపాల కృష్ణయ్య ప్రశ్నకు జవాబిచ్చారు. సంపూర్ణనిషేధం అమలు చేయాలంటే కలిగే నష్టంలో కేంద్రం ఎంతవాటాను భరిస్తుందీ, ఎన్ని సంవత్సరాలు భరిస్తుందీ అని వారు ప్రశ్నించగా మంత్రి చేసుకున్న అంచనాలకన్నా ఎక్సైజు పన్నుల రాబడి ఎంత తగ్గినా అందులో రాష్ట్రాలకాయ సరిసమానవాటా భరించటానికి కేంద్రం సూచించిందని తెల్పారు.

నెల్లూరుజిల్లా విద్యార్థుల పరీక్షా ఫలితాలు

కాపీ కొట్టారనే అనుమానంపై 1962 మార్చిలో నెల్లూరుజిల్లాలో హైయర్ సెకండరీ పరీక్షకు కూర్చున్న 192 మంది విద్యార్థుల ఫలితాలు మొదట నిలిపివేయబడ్డాయని తిరువేంకటాచార్యులు జరిపిన విచారణలో 122 మంది విద్యార్థుల ఫలితాలు ప్రకటించబడ్డాయని మిగతా 10 మందిని గురించి దర్యాప్తు జరుగుతున్నందున వారి ఫలితాలు ఇంకా నిలిపివేయబడి వున్నాయని వారు తెల్పారు.

ఇంగ్లీషు మందుల ఉత్పత్తి

రాష్ట్రంలో అల్లోపతి మందుల ఉత్పత్తికి లైసెన్సు పొందినవారిలో 62 మంది వివిధ కారణాలవల్ల ఉత్పత్తి నిలిపివేశారు. మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మందుల పరీక్షలకు రసాయనిక పరీక్షలకుదు. ప్రభుత్వ (అధీన) పరీక్షలకుదు నియమింపబడ్డారని వారు తెల్పారు.

బొగ్గుపరిశోధనకు సింగరేణి బొగ్గుగనులవారు నూజివీడులోని వివిధప్రాంతాలలో 6 బోర్లు త్రవ్వకాలు జరిగాయని, అయితే యిక్కడ 3 అంగుళాల లోతుకన్నా ఎక్కువగా బొగ్గు దొరకలేదని పరిశ్రమలమంత్రి, డా. లక్ష్మీనరసయ్య తెల్పారు.

దేవరకొండలో అముదపు గింజల మిల్లు

ఆంధ్రప్రదేశ్ లోని అనావృష్టి ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రచించిన పథకంలో గుర్తించిన పథకం నిర్వహించబడుతూ వున్నదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రశ్నకు జవాబిచ్చారు.

ఆంధ్రప్రాంతంలో మాత్రమే గృహనిర్మాణానికి అవసరమైనంత గడ్డి, కలప తెచ్చుకోటానికి గిరిజనులకు కోటాయించని భూములను యిస్తామని తెలంగాణాలోకాదని వారు తెల్పారు.

జిల్లా కేంద్ర భాండాగారాలు

జిల్లా కేంద్ర లైబ్రరీ దానిశాఖల కోసం కొన్ని పుస్తకాల విషయంలో ఆయాజిల్లాలలోనూ జిల్లా కేంద్ర గ్రంథాలయాలలో పుస్తకాల వర్గీకరణ కేటలాగ్ తయారు చేయబడ్డాయని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా నెలడి చేశారు. ఒక గ్రంథాలయం మరొక గ్రంథాలయంనుండి పుస్తకాలు ఎరువు తెచ్చుకోవటానికి, ఎరువు యివ్వటానికి చర్యలు తీసుకున్నామని వారు తెల్పారు. కాపీరైటు రిజిస్ట్రీ నొకదానిని ఉంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వారు తెల్పారు.

తెలంగాణా రాయలసీమల్లో మోటారుబస్సులపై పన్ను తగ్గింపు

శాసనసభలో సభ్యుల విజ్ఞప్తి: ఇతర రాష్ట్రాలలో వున్నట్లు మండాలని అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 12: నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రాష్ట్రంలోని మోటారుబస్సులపై పన్ను విధింపుకు సంబంధించిన చట్టాన్ని సమీకరించి సవరించటానికి ప్రతిపాదింపబడిన బిల్లుపై చర్చ జరిగింది.

ముఖ్యంగా తెలంగాణా ప్రాంతం, రాయలసీమ జిల్లాలలో కూడా పన్ను విధింపు రేటును తగ్గించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెసు, ప్రతిపక్షాల సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ బిలు సరవాణామంత్రి, శ్రీ బి. వి. గురుమూర్తి ప్రతిపాదించారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ విశ్వేశ్వరరావు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రవేశపెట్టదలచిన పన్నురేటు ముదానుమరాష్ట్రాలలో పోల్చిచూస్తే ఆంధ్రప్రదేశ్ మోటారు యజమానులకు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని వారిపై తీవ్రంగా దెబ్బతీస్తుందనీ ఇప్పటికేవారి పరిస్థితి అరికంగా ఎంతో ఇరుకున పడివున్నదనీ అన్నారు. ఈ తీర్మానంలో పరిశ్రమ జాతీయీకరణ అవసరమని దానికి విఘాతం కలిగిస్తున్నారని వారు చెప్పారు.

శ్రీ బి. లక్ష్మీకాంతమ్మ (కాం) బిల్లును ప్రశంసించారు. పన్నురేటు విషయంలో తెలంగాణాకు అవసరమైన ప్రాధాన్యత నివ్వాలని వారు కోరారు.

బిల్లులోని 9 వ క్లాజు ప్రభుత్వానికి విస్తృతాధికారాలను యిస్తున్నందున దానిని తొలగించాలని స్వతంత్ర పార్టీ నాయకుడు, శ్రీ గౌతులచ్చన్న కోరారు. రోడ్డులను మూడు తరగతులుగా విభజించి మోటారుబస్సులు ప్రయాణం చేసే రోడ్డు స్థితిని గమనించి పన్ను విధించాలని వారు సూచించారు.

బిల్లు సమగ్రంగా ప్రజాభిప్రాయం సేకరించటానికి ప్రజలలో ప్రచారం చేయాలని అవసరమైన చర్యలు చేపట్టాలని శ్రీ కె. వి. నారాయణరెడ్డి సూచించారు.

బిల్లును అడ్డగా బాదరాగా ఆమోదించి ప్రయివేటు మోటారుబస్సీయుకు, రైతులకు సమ్మం కలిగించటం తగదని శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ రాం గోపాల్ రెడ్డి భావించారు.

పన్నుల విధించటమేకాని రోడ్డుల పరిస్థితి ఏ విధంగా వున్నదో చూడటం ప్రభుత్వం పనికాదా అని శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నించారు. తెలంగాణాప్రాంతం ఈ నాటికీ అనేక విషయాలలో వెనుకబడి వున్నదనే విషయాన్ని ప్రభుత్వం మరచిపోరాదని వారు హెచ్చరించారు.

క్రియుతులు సి. బలిరెడ్డి, కురంచిన చెంకన్న, ఏ. నారాయణరెడ్డి, సీతారామారావు, పి. పర్వేశ్వరరావు, ధర్మభిక్షం బిలు ను విమర్శించారు.

బిల్లు ప్రయివేటు మోటారు బస్సీయులకు తీవ్రనష్టం కలిగిస్తుందని వారన్నారు.

అక్కడితో చర్చ వాయిదా పడింది.

S.S.L.C or Matric లకు సరి

విద్యార్థి విద్యార్థినులు మార్చి 2017 లు 22 వరకు [illegible] గను, సెర్టిఫికెట్స్ [illegible] మార్కులుగను, స్కైలాబ్ [illegible] జడుసు. వివరాలకు 50 NP-MO Principal, U.T.T. College, Arundelpet, Guntur-2

2 వ వారం

[illegible] బడిన గొప్ప [illegible] రము

'టవర్ టాక్స్'

పటేల్, అంజలి, భగవాన్, ఎస్. ఎ. అన్వారి. సంగీతం: లవర్ విష్ణు రవి. డైరక్షన్: ఎస్. ఎ. అన్వారి (సూపర్ డ్రీమ్ ప్రొడక్షన్స్) రోజూ 2.45; 6-15 & 9-45 Kollలకు అడ్వాన్స్ బుకింగ్: రు. 1-38; 2 & 2-62 మెజిస్టిక్ పిక్చర్సు రిలీజు

మదరాసు రేసులు 1962-63

(S.I.T.C. రేసింగు డూబ్సు వారం)

ఆదివారం --- 16 డిసెంబరు 62

ది సౌత్ ఇండియా 2000 గినీస్

ది ఎం.సి.టి.ఎం. చిదంబరంచెట్టియార్ మెమోరియల్ గోల్డ్ కప్

దిసూపెంట్ గ్రాంట్ మెమోరియల్ కప్

ఆదివారం---23 డిసెంబరు 62

ది స్టూవర్డ్సు కప్, ది గ్రిఫిన్ కప్

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేట్, మద్రాసు

వేలముద్వారా అమ్మకము

1962 డిసెంబరు 17 వ తేదీనుండియు మరుసటిదినము లంగును మధ్యాహ్నము 2 గంటలనుండి నెం. 15, హారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, మద్రాసు-31 నందలి సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరేట్ వారి ఆఫీసునందు ఛాంపియన్ స్పార్క్ ప్లగ్గులు, కోటీన్ గోల్డు స్మిత్ అంపాలు, స్కైలాన్ బటనులు, వాచీ స్ట్రాపులు, వస్త్రాలు, బొమ్మలు, వళిలీ వగలు, అలాయి టిక్కెట్ పాళీలు, సినిమెటోగ్రాఫ్ ఫిలిం "గోలియత్ అండ్ ది డ్రాగన్" (23272 అ॥) మరియు యితర చిల్లర సామగ్రి, బహిరంగ వేలములో విక్రయింపబడును.

వేలము షరతులు, అమ్మకము సామగ్రి పట్టీ, కావలసినవారు పై ఆఫీసునందలి ఎక్సైజ్ ప్రివెంటివ్ శాఖ తాలూకా సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంటువద్దా పొందవచ్చును.

DA 454 (43)

GEC ధరలో చాలా తగ్గింపు



అందమైన బేక్‌లైట్ క్యాబినెట్‌తో మన్న బిసి. 5151 బి- 5 వాల్వులు 3 బ్యాండ్లు ఎసి మెయిన్ రేడియో ప్రస్తుతము తగ్గింపు ధర రు. 295-00 లకు లభించును.

ఇతర నమూనాలుకూడా లభించును. వాయిదా చెల్లింపులమీద కూడా కొనవచ్చును.

డిస్ట్రిబ్యూటర్లు:

ది వైర్లెస్ సేల్స్ & సర్వీస్ కంపెనీ

1/11-ఎ, మౌంట్ రోడ్, మద్రాసు-2.

బ్రాంచి: 17/191, కెనాల్ రోడ్, గాంధీనగర్, విజయవాడ-3.

ఇతర బ్రాంచీలు: సేలం, నెల్లూరు & బెంగుళూరు.

రోళ్ళ పంచాయతీ సమితి, అనంతపురం జిల్లా

టెండరు నోటీసు, టెండరు పిలుచుట

1. ఈక్రింద సమర్పించబడిన రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. రోళ్ళ పంచాయతీసమితి బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసునందు 31-12-62 వ తేదీన మ॥ 2 గంటలవరకు టెండర్లు బ్లాకుడెవలప్ మెంటు ఆఫీసరుగారిచే స్వీకరింపబడును. మరల అదేరోజున సా॥ 4 గంటలకు టెండరుదారులుగాని లేక వారిచే లిఖితపూర్వకముగా నిర్వయింపబడిన ఏజంట్లుగాని అక్కడ హాజరుగా వున్నవారియెదుట టెండర్లు బ్లాకుడెవలప్ మెంటు ఆఫీసరుగారివలన తెరవబడును.

2. టెండరు పత్రములు రోళ్ళ పంచాయతీసమితి ఆఫీసులో 20-12-62 నుండి 29-12-62 తేదీవరకు ఆఫీసు పనిచేయుకాలమందు, యీక్రింద చూపబడిన ధరలకు అమ్మబడును. సదరుమొత్తం, ఏపరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

3. ప్రతి టెండరులోను రోళ్ళ పంచాయితీ సమితి సాధారణనిధికి అనుబంధ పట్టికలో కనబరచిన ధరావతు మొత్తమును మడికట్టిన సబ్-లెజరీలో జమకట్టి చలాను జతపరిచి పంపవలెను. నగదు రూపముగాగాని, చెక్కురూపములోగాని బ్యాంకుడ్రాఫ్ట్ మొదలగునవిగాని స్వీకరింపబడవు.

4. అట్టి ధరావతు మొత్తమును, అంగీకరింపబడిన టెండరుదారుయొక్క సెక్యూరిటీ డిపాజిట్టుకు వినియోగించుకోబడును. త్రోసివేయబడు టెండరుదార్ల ధరావతు మొత్తము, వాపసు చెల్లించబడును.

5. కంట్రాక్టు నమూనా K-2 (పి. డబ్ల్యు. డి.) ఫారములో వుండును.

6. టెండరు వేయువారు యీ పనులకు సంబంధించిన ప్లానులు, డిజైనులు ఆఫీసు పనిచేయు వేళలందు పంచాయతీ సమితి ఆఫీసునందు పై తేదీలలో చూడవచ్చును.

7. రోళ్ళ బ్లాకుడెవలప్ మెంటు ఆఫీసరుగారు ఏ ఒక్క టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలుపకయే త్రోసివేయు అధికారము కలిగియుండుగు.

8. రిజిస్టర్డు కంట్రాక్టర్లు అనగా, అనంతపురం జిల్లాపరిషత్ లోగాని, పి. డబ్ల్యు. డి. వారిచేతగాని, లేక హౌసెస్ వారిచేతగాని రిజిస్టరుకాబడిన కంట్రాక్టర్లు అటువంటివారు రిజిస్ట్రేషన్ సర్టిఫికేటులను, మరియు తమశీలువారుగారిచే పొందబడిన సాల్వెన్సీ సర్టిఫికేటును టెండరు పత్రములకు జతపరిచి పంపవలెను.

పైవారిచేత్ర ఇంతివరకు రిజిస్టరుకానివంటి కంట్రాక్టర్లు రోళ్ళ పంచాయతీ సమితికి రూ. 25/- ముందుగానే చెల్లించి రోళ్ళ పంచాయతీ సమితి యందు రిజిస్టరు కావలెను. అట్లు రిజిస్టరుకాబడినవారు తమశీలువారుగారిచేత సాల్వెన్సీ సర్టిఫికేటు మరియు పంచాయతీ సమితి రిజిస్ట్రేషన్ ఉత్తర్వుతో టెండరు పత్రముతో జతపరిచి పంపవలెను.

అనుబంధము

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ధరావతు మొత్తం	టెండరుపత్రం వెల
	రూ.	రూ.	రూ. న॥పై.
విస్తరణ శాఖాధికారుల నివాసగృహముల నిర్మాణము			
ఒకటవ యూనిట్	15,000	375	5-10
రెండవ యూనిట్	15,000	375	5-10
మూడవ యూనిట్	15,000	375	5-10
నాలుగవ యూనిట్	15,000	375	5-10

రోళ్ళ, 8-12-62

(సం) కె పుల్లయ్య, బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు.

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ మార్గశిర మాసము తదియ 1962వం॥ డిసెంబరు 14 శుక్రవారం రు॥ తదియ వ. 10 42; పునర్వసు ఉ. 8-47; వర్జ్యం సా. 4-58 ల 6-36 కు.

బు॥ చతుర్దశి డిసెంబరు 15 శనివారం శ॥ చతుర్దశి వ. 10-42; పుష్యమి వ. 9-19; వర్జ్యం రా. 10-47 ల 12-28 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
రొరులకు పని సేయకునికి
కరణము పరమధర్మప్రథముల్ చెల్లన్.
(సుకాభారతము)

శ్రీ శుభకృతు సం॥ మార్గశిర బు॥ తదియ శుక్రవారం

కొలంబో నిర్ణయం

కొలంబోలో మూడురోజుల పాటు సమావేశమైన ఆరు తటస్థ రాజ్యాల ప్రతినిధులు భారత-చైనా సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి ఏవో కొన్ని ప్రతిపాదనలు తయారుచేశారు. అవి ఎలాంటి ప్రతిపాదనలో చెప్పడానికాలేదు కాబట్టి పరిష్కారాని కేమాత్రంతోడ్పడగలవో చెప్పలేం. ఏమైనా వివిధరకాల అభిప్రాయాలతో, దృక్పథాలతో సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన ప్రతినిధులు ఏకాభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ ప్రతిపాదనలు రూపొందించగలగటం విశేషమనే చెప్పాలి.

భారత - చైనా సరిహద్దు వివాదం పుట్టుపూర్వోత్తరాలు పరిశీలించడం తమపని గాదని, న్యాయస్థానాలవలె తప్పెవరిదో తేల్చి తీర్పు చెప్పతాపాతం, అధికారం తమకులేదని మొదట్లోనే నిశ్చయించుకోవడంచేత, చైనాను దురాక్రమణదారుగా ఖండించ లేకపోయాయని మన నిప్పుడు బాధపడి ప్రయోజనంలేదు. సోదర తుల్యమైన రెండు పెద్దరాజ్యాల మధ్య ఏర్పడిన సైనికసంఘర్షణను ఎలా నివారించడమా అన్నదే అమలులోకివచ్చిన యుద్ధవిరమణను ఎలా శాశ్వతం చేయగలమా అని ఈ చిన్న రాజ్యాలు పడుతున్న ఆదుర్దాను మనం అర్థంచేసుకోగలం. ఇప్పుడీ ప్రతిపాదనలవల్ల రాజీ కుదురుతుందా అంటే అదివేరేవిషయం. ఇవే ఖరారు ప్రతిపాదనలని ఈ ఆరురాజ్యాలు చెప్పడంలేదు. చైనా - భారతదేశాల మధ్య చర్చలకు తగిన వాతావరణం కల్పించి, తుది పరిష్కారం కుదిరేందుకు తోడ్పడడమే ఈ ప్రతిపాదనల ఉద్దేశ్యమని శ్రీమతి బండారనాయకే అన్న మాటలు గమనార్హం.

కొలంబోరాజ్యాల విజ్ఞప్తి ననుసరించి ఇవి ఎలాంటిప్రతిపాదనలైనప్పటికీ, భారతప్రభుత్వం తగినంత విలువఇచ్చి క్షుణ్ణంగా పరిశీలిస్తుందనడంలో సందేహమేమీ లేదు. ఆత్మగౌరవానికి భంగంలేని ప్రతిపాదనలే అయితే తప్పకుండ అంగీకరిస్తుందికూడా. కాని పశుబలాన్నే ప్రధానంగా నమ్ముకుని దురహంకారంతో ఇంతవరకూ ఇతరుల ప్రమేయాన్ని నిరసిస్తూన్న చైనా ఎంతవరకు కలిసి వస్తుందన్న దే ప్రశ్న. తమ దగాకోరు ప్రతిపాదనలకు భారత్‌ను ఒప్పించడానికే ఆఫ్రోఏషియా రాజ్యాలు ప్రయత్నించాలిగాని, ఈ వివాదంలో తలదూర్చి తామై ఏ ప్రతిపాదనలు చేయరాదంటూ ఇటువరలో అరబ్ రిపబ్లిక్, టాంగనీకా, ఇండోనేషియాల ప్రతిపాదనలను తిరస్కరించినట్టే కొలంబో రాజ్యాల ప్రతిపాదన

[illegible]

కేమైనా విలువ [illegible] చూడాలి.

కొలంబో సమావేశంచేసిన ప్రధాన నిర్ణయాలు రెండు; వాటిల్లో మొదటిది తమ ప్రతిపాదనలను వెల్లడిచేయకుండా భారత చైనాలకు అందజేసి, ప్రతిపాదనల ఉద్దేశ్యాన్ని ఇరు ప్రభుత్వాలకు వివరించేందుకు శ్రీమతి బండారనాయకేను ఢిల్లీ పెకింగ్‌లకు పంపాలని. ప్రతిపాదనలు ముందే బహిర్గతం చేసినట్లయితే లేనిపోని వ్యాఖ్యానాలకుఒ త్తిళ్లకు గురియై ఇరుపక్షాలు నిష్పాక్షికమైన నిర్ణయానికి రాలేవేమోనని భయపడినట్లు కన్పిస్తున్నది. కారణమిది అయినా కాకపోయినా ఇది ఉత్తమమైన నిర్ణయమేనని చెప్పాలి. ఇందువల్ల సంగతి సందర్భాలు పూర్తిగా వివరించి, తన ప్రయత్నంలో కృతకృత్యురాలు కాగల అవకాశం శ్రీమతి బండారనాయకేకు లభిస్తుంది. రెండవది కొలంబో సమావేశాన్ని ఇంతటితో ముగింపుచేయక అవసరమైతే మళ్ళీ మళ్ళీ కలుసుకోవాలని నిర్ణయించడం. ఈ సమావేశంలో ఏదో ఒక ప్రతిపాదన రూపొందింది, లేదా ఉభయ పక్షాలు సమరసంగా పరిష్కరించుకోవాలంటూ విజ్ఞప్తి చేసే ఒక తీర్మానాన్ని ఆమోదించి, చేతులు కడుక్కుని తమ పని తీరిపోయినట్లు ఊరుకుంటాయని చాలామంది అనుమానపడ్డారు. అలాకాక భారత చైనా సరిహద్దు వివాదం పరిష్కారమయ్యే వరకూ ఆసాంతం ప్రయత్నించాలని నిర్ణయించడాన్నిబట్టి, ఎంత చిత్తశుద్ధితో పట్టుదలతో తటస్థరాజ్యాలు కృషి చేస్తున్నాయో గ్రహించవచ్చు. ఇప్పటికైనా చైనా తన ధోరణి మార్చుకుని, భారతదేశంవలె శాంతిని, స్నేహాన్ని ఆకాంక్షించి సమరసంగా వివాదాన్ని తేల్చుకోడానికి సిద్ధమైతే, వీటి కృషి ఫలించి తీరుతుంది.

అదనపు శిస్తు

భూమిశిస్తు హెచ్చింపుచట్టం సవరణ బిల్లును ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కోరిన విధంగా ఒక్కరోజులోనే శాసనసభ ఆమోదించడం ఈ బిల్లుపట్ల రాష్ట్ర మంత్రివర్గం పట్టుదలకు, మంత్రివర్గ విధానాలకు శాసనసభలో తిరుగులేని పరిస్థితికి నిదర్శనం కాగలదేమో కాని రైతాంగ శ్రేయస్సుకు, శాసన నిర్మాణ పద్ధతులకు మాత్రం ఎన్నటికీ మార్గదర్శకంకాబోదు. శిస్తులు పెంచవద్దని ఎవ్వరూ చెప్పడంలేదు; చెప్పలేదు. పెంచదలచిన శిస్తులను సవ్యమైన పద్ధతిలో, సమరసమైన ధోరణిలో పెంచమని మాత్రమే అందరూ కోరుతున్నారు. ఒక్కరోజులోనే శాసన నిర్మాణం జరగరాదని కూడా ఎవ్వరూ వాదించడం లేదు. అయితే ఆ శాసనం ఆ చరణలో ఎలా అమలు జరుగుతుందో, ఆ శాసనాన్ని వర్తింపజేసే వారికి ఎలాంటి కష్టనష్టాలు రాగలవో సమగ్రంగా దర్యాప్తు చేయించి, సాధకబాధకాలను పూర్తిగా వివరించినపిమ్మటే ఇలాంటి శాసనాలు చేయాలని కోరుతున్నారు. ఇలా కోరడమనేది ప్రజాస్వామ్య బద్ధమైన హక్కు; ఆ హక్కును గుర్తించడమనేది ప్రజాప్రభుత్వ కనీసధర్మం. అంతేకాని, అదనపు శిస్తుల చట్టాన్ని మొదట చేయడంలోనే ఆంధ్రప్రభుత్వం ఈ ధర్మాన్ని విస్మరించిందనే చెప్పవలసివస్తున్నది.

ఆ బిల్లును ప్రభుత్వంతొందర పడి శాసనం చేసింది. ఆ చట్టం క్రింద రైతులవద్ద ప్రభుత్వం ఎంత అదనపు ముట్టాన్ని రాబట్టదలచిందో ఎన్నిసార్లు ప్రశ్నించినా ఖచ్చితంగా చెప్పలేక పోయింది. రైతు ప్రతినిధుల వాదనలను త్రోసిరాజన్నది. కాని ఈ చట్టం ఫలితాలు కొన్ని సందర్భాలలో దారుణంగా వుండగలవని జిల్లా కలెక్టర్లుకూడా చెప్పడంతో ఇప్పుడీ సవరణబిల్లును ప్రభుత్వం తీసుకువచ్చింది. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులకంటె తన అధికారుల నివేదికలకే ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చింది. కనీసం ఆ విధంగానైనా ప్రభుత్వ వైఖరిలో మార్పు తీసుకొని వచ్చినందుకు జిల్లా కలెక్టర్లను అభినందించవలసివుంది. అయితే అదనపుశిస్తు చట్టాన్ని సవరించాలనేవరకే ప్రభుత్వ వైఖరి మారింది కాని, అందుకు అనుసరించేపద్ధతి మారకపోవడం శోచనీయం. జిల్లా కలెక్టర్లు పంపిన నివేదికలు ప్రచురించి సవరణబిల్లును ప్రజాభిప్రాయానికి ప్రకటించివుంటే ఈ బిల్లులో ఇంకా కానవచ్చే లోపాలను సవరించుకోడానికి వీలుకలిగేది; తాము ఎంతగా అదనపు శిస్తులు చెల్లించవలసివచ్చేదీ రైతులు మరింత వివరంగా తెలుసుకొనగలిగేవారు. ప్రభుత్వం కూడా దీనివల్ల ఎంత అదనపు ఆదాయం తనకు వచ్చేదీ స్పష్టంగా చెప్పగలిగేది, ఈ నాటికి ఈ విషయాలు అటు రైతులకుగాని, ఇటు ప్రభుత్వానికిగాని అర్థం కాకపోవడమనేది ఈ అదనపు శిస్తుచట్టంలో ఒక ప్రత్యేకతగానే నిలిచిపోయింది. బహుశా మరెక్కడా ఇలాంటిచట్టం ఇంత విచిత్రంగా తయారుకాలేదేమో. కనుకనే దీనిలో ముందుముందు మరికొన్ని సవరణలు జరగడం అనివార్యం కాబోదు.

న్యాయాధీశుల నియామకం

కెనెడీ ఆశాభావం

వాషింగ్టన్, డిసెంబరు 12: న్యూయార్క్ విశ్వవిద్యాలయం ప్రస్తుతం అమెరికా-చైనాల మధ్య నెలకొన్న సంప్రదింపులు మరిగిన ఏదో ఒక నిర్ణయం జరగడానికి ఇంకా అవకాశం వుందని ఆశ పొడచూపుతున్నదని, అమెరికా అధ్యక్షులు శ్రీ కెనెడీ నేడు విలేకరుల గోష్ఠిలో తమ ఆశాభావం వెలిబుచ్చారు. అయితే తాము ఆ గా న్యూయార్క్‌లో మళ్ళీ దాడికి తొడ్పడే రాకెట్లు ప్రవేశించకుండా రోజువారీ ప్రతిపాదికపై అవసరమయిన చర్యలు తీసుకుంటూనే వున్నామని తెలియజేశారు. జాతీయ భద్రతామండలి సభ్యులంతా న్యూయార్క్ పట్ల అనుసరిస్తున్న విధానాన్ని ఆమోదించారని, కనుక రాయబారి స్టీవెన్సన్ గాని మరొకరు గాని భిన్నమైన వైఖరిని అవలంబిస్తున్నట్లు పత్రికలు వూహాగానం చేయడం వల్ల వాటికి ఏం లాభం కలుగుతుందో వూహించలేకున్నామని అన్నారు. బ్రిటిష్ ప్రధానితో ఈ నెల చివరలో నస్సౌ లో రాకెట్ గురించి చర్చిస్తాయని, అప్పుడుగాని తుదినిర్ణయం జరగదని చెప్పారు. అణుయుద్ధంలో పరస్పర రక్షణగురించి బ్రిటన్ నిర్వహించే పాత్రి చాలా ముఖ్యమైనదిగా వర్ణించారు.

న్యూయార్క్ పరిణామాల నాకల ప్రయాణం పై రేపిడు వారాలలోగా అమెరికా ఒక ప్రకటన చేస్తూ క్రొత్త నిబంధనలను వెల్లడి చేయగలదని శ్రీ కెనెడీ చెప్పగా న్యూయార్కునుంచి రష్యా రాకెట్లు, విమానాలు, తరలించబడనవనే తమకుగట్టి సమాచారం అందిందని, అయినా ఫలితాలకు తప్పకోకపోతే, తన స్వంత పద్ధతిలోనే అతిశీఘ్రంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు.

భారత-చైనా సత్సంబంధాల మీదనే నేపాల్ భద్రత

పెకింగ్ నాయకులకు నేపాల్ రాయబారి బుద్ధి కేశ్ షా స్పష్టీకరణ

హాంకాంగ్, డిసెంబరు 12: భారతి చైనాసరిహద్దుల్లోఉండే సత్సంబంధాల మీదనే నేపాల్ భద్రత ఆధారపడి వుంటుందని పెకింగ్ వెళ్లివచ్చినకూ తాను చైనా నాయకులకు చెప్పానని నేపాల్ సంచార రాయబారి శ్రీ బుద్ధికేశ్ షా నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ షా ఇటీవల చైనా వెళ్లి వచ్చారు.

"ఇరుపక్షాలకు సమ్మతమైన ఒకదేశాన్ని, మరొక దేశంమీద పురికొల్పటం మాకు ఇష్టంలేదని" వారికి స్పష్టంచేశామని కూడా ఆయన అన్నారు.

చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్ యీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ షా చైనా వెళ్లారు. భారత చైనా సరిహద్దు వివాదాన్ని శాంతియుతపద్ధతులద్వారా పరిష్కరించుకోవలసిన పెకింగ్ నాయకులు తమకు హామీ ఇచ్చారని ఆయన తెలియజేశారు.

రాజ్యసభ శీతాకాల సమావేశంవాయిదా

జనవరిలో మళ్ళీ 5 రోజులు పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 12: రాజ్యసభ సమావేశాలు కూడా, నేటితో ముగియటంతో పార్లమెంటు శీతాకాల సమావేశం జనవరి 21 వ తేదీకి వాయిదా పడింది.

సమాచారాలు ఇవ్వడం ఇంటితో పరిసమాప్తి అయి మళ్ళీ జనవరిలో బడ్జెటు సమావేశం ప్రారంభం కావలసిందికాని చైనాతో వచ్చిన తగవులాటం మూలంగా ఎప్పుడుపడితేఅప్పుడు స్వల్ప వ్యవధిలోనే తిరిగి సమావేశం జరపటానికి వీలుగా, ఇప్పుడు వాయిదా మాత్రం వేశారు.

చైనా దండయాత్రి మూలంగా మామూలుకంటే ముందే ప్రారంభమైన ఈ సమావేశం ఈ ఆయిదువారాలలో భారతి రక్షణబిల్లుసహా 25 బిల్లులను ఆమోదించింది.

పోరాటం ఎంతకాలం సాగినా, ఎన్ని కష్టనిష్టురాలు ఎదురైనా చైనా గురించి కదలను శోలగిరిచటానికి ఈ సమావేశంలో పార్లమెంటు కంకణం కట్టుకొన్నది. ప్రభుత్వ సంధానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

జనవరి 21-న ప్రారంభమయే సమావేశం 5 రోజులమాత్రమే జరగుతుంది. అధికారిత్యా వచ్చేబిలులు మాత్రమే చర్చించబడతాయి. ప్రశ్నోత్తరాల సమయం వుంటుంది.

రాజ్యసభలో ఇవ్వాళ ప్రధాని నెహ్రూ చైనావాదంయుద్ధం, యుద్ధవిరమణ, సైన్యాల ఉపసంహరణ వగైరా గురించి ప్రకటించి, సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన తిరువరి కమ్యూనిస్టు సభ్యుడు భూపేశ్ గుప్త, సభాధిపతి ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించాలనీ, ఆయన ప్రకటనను పార్లమెంటు పూర్తిగా బలపరుస్తున్నదన్న సంగతి కొలంబోలో సమావేశం అవుతున్నవారికీ, దేశంలో అందరికీ ఆశ్చర్యం కల్పించేలా చేయగలమని అన్నారు.

అంతకు కాంగ్రెస్ సభ్యులు ఒక్కుమ్మడిగా మేమంతా శ్రీ నెహ్రూతో ఐక్యంగా బలపరుస్తున్నామని ప్రకటించారు.

సభాధ్యక్షుడు జాకీర్ హుసేన్ ప్రధాని వైఖరిని మనమంతా బలపరుస్తున్నాం అన్నారు.

17 మంది భారతీయ ఖైదీల అప్పగింత

తేజ్‌పూర్, డిసెంబరు 12: నేపాలోని బియాంగ్ విభాగంలో మచుకా వద్ద ఈ వేళ చైనా రెడ్‌క్రాస్ సంస్థ భారతీయ రెడ్‌క్రాస్ బృందానికి క్షేమగాత్రులైన 17 మంది భారతీయ ఖైదీలను అప్పగించింది.

ఈ 17 మందిలో ఒకరు అధికారి, మిగతావారు మామూలు సైనికులు వీరి సందరినీ హెలికాప్టర్లలో మార్గమధ్యన ఒక చోట దింపి, అక్కడినుంచి డకోటా విమానంలో జోర్హట్‌కు చేర్చారు.

ప్రాణాలొడ్డిన వీరుల కుటుంబాలకు భూమి

మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం

భోపాల్, డిసెంబరు 12: జేశ్ సరిహద్దుల రక్షణకోసం తమ ప్రాణాలను బలిదానం చేసిన జవానుల కుటుంబాలకు పునరావాసం కల్పించే నిమిత్తం లక్ష ఎకరాల భూమిని ప్రత్యేకించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి శ్రీ బి. ఎన్. మండలాయ్ ఈ సంగతి నేడు శాసనసభలో ప్రకటిస్తూ, మరణించిన సైనికులు ఏ ప్రాంతానికి చెందినవారైనా వారి కుటుంబాలకు ఈ భూమిని కేటాయించటం జరుగుతుందని వివరించారు.

భారత-నేపాల్ దేశాల మైత్రి

నేపాల్ విదేశాంగమంత్రి ప్రకటన

ఖట్మాండూ, డిసెంబరు 12: భారత చైనా నేపాల్ దేశాలమధ్య ముఖ్యమైన విభేదాలు ఏవీ లేవని నేపాల్ విదేశాంగమంత్రి డా॥ తులసీ గిరి నేడు ఇక్కడ ప్రకటించారు.

డా॥ గిరి భారతి రాజధానీ నగరంలో ఒకవారం రోజులపాటు ఉండి నేడు ఇక్కడకు తిరిగివచ్చారు. ఉభయ దేశాలమధ్య అప్పుడప్పుడు "కొన్ని అపోహలు" కలుగుతున్నా అవి ఇప్పుడు తొలగిపోతున్నవని ఆయన చెప్పారు.

తమకు ఆహ్వానం వచ్చినట్లయితే ఖట్మాండూ రావడానికి సంతోషిస్తామని భారతి విదేశాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి చెప్పారని ఆయన వెల్లడించారు.

ప్రధాని శ్రీ నెహ్రూతోతాను ముఖ్యంగా భారత-చైనా వివాదాన్ని గూర్చి, భారత-నేపాల్ సంబంధాలను గూర్చి చర్చించామని డా॥ గిరి తెలియజేశారు.

నేపాల్ విదేశాంగ మంత్రి ఢిల్లీలో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితోనూ, రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌తోనూ తదితర అధికారులతోనూ సమాలోచనలు జరిపారు.

రక్షణబిల్లుకు రాష్ట్రపతి అనుమతి

న్యూఢిల్లీ, డిసెం 12: 1962 భారత రక్షణ బిల్లుకు రాష్ట్రపతి నేడు తమ అనుమతిని ప్రసాదించారు.

న్యూఢిల్లీ, డిసెం 12: కోసిన్ నిల్వచేశాడన్న ఆరోపణపై దేశరక్షణ నిబంధన క్రింద పోలీసులు ఈ వేళ ఒక వ్యక్తిని అరెస్టుచేశారు.

రాష్ట్రపతి ఆదేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 12: రాష్ట్రపతి ఉత్తర్వులు ఈ నెల 17 వ తేదీ నుండి అమలులోకి వస్తాయని కేంద్ర హోంశాఖ ప్రకటించింది.

ప్రపంచ రాజకీయాలలో జనాభా పాత్ర

గత 30 ఏళ్ల నుండి జనాభా విషయంలో రాజకీయ దృక్పథాలు కొంతవరకు మారుతూ వచ్చాయి. ఇదివరలో రాజ్య విస్తరణకు జనాభా పెరుగుదలను తరచు సాకుగా తీసుకునేవారు. ఇందుకు అర్థశతాబ్దం పూర్వం ఆమూలుకులను బలిగొంటూ జపాన్ చైనాలో జరిపిన దురాక్రమణ, ముసోలిని, ఇథియోపియాపై జరిపిన దాడి, సర్వ ప్రపంచాన్ని దాదాపు నాశనం చేసేంతవరకు వచ్చిన హిట్లర్ దాడి వరసవరలు ఉదాహరణలు. నేడు ఈ సాకును తరచు ప్రయోగించటంలేదు.

ఆమాటకొస్తే నేడు జనాభా దేశం యొక్క బలాన్ని పాలే అంశంగా భావించవక్కరలేదు. అయితే అమెరికా పెరాగైకన్నా శక్తివంతంగా ఉండటానికి కల కారణాలలో ఒకటి అమెరికా జనాభా ఎక్కువగా ఉండటం. కాని స్వయంగా తనంతట తానుగా జనాభాకు ఇదివరలో ఉన్నంత విలువ నేడు లేదు.

అందుకు భారత్‌ను ఉదాహరణగా తీసుకోవచ్చును. ప్రస్తుత జనాభా కన్నా 5 కోట్ల మంది తగ్గితే భారత్ ఇప్పటికన్నా శక్తివంతమైన రాజ్యంగా నిలబడగలదు. 5 కోట్ల మంది పెరిగినప్పటికన్నా అధిక శక్తి వంతంగా నిలబడుతుంది. కాని దురదృష్టవశాత్తు భారత జనాభా త్వరలో 5 కోట్లు పెరుగనున్నది.

రాజకీయరంగంలోని అశాంతి, ఆందోళన అల్లకల్లోలాలకు జనాభా పత్తిడి ఒక కారణమనే సంగతి విస్మరించరాదు. జనాభా, దేశబలం ఒకే విషయం కానప్పటికీ అధిక జనాభా కల శక్తిహీనమైన రాజ్యం సువ్యవస్థితంగా స్వదేశంలోనూ, విదేశాలలోనూ అధికారం చేజిక్కించుకోవాలని చూసేవారి మధ్య పోరాటానికి ఆయుధం కాగలదు. కొత్తగా స్వేచ్ఛనంపాదించుకుంటున్న రాజ్యాలలో జనాభా విపరీతంగా ఉన్నట్లయితే ఆ రాజ్యాలు మరొక రాజ్యం చేతికి చిక్కటమో, ప్రపంచమంతటా అవాంఛనీయమైన ఉద్రేకాలను, కలతలను సృష్టించగల యుద్ధుల చేతులలో పడటమో జరుగుతుంది.

జనాభా విషయంలో రష్యా దృక్పథంలో ఎంతో మార్పు గోచరిస్తున్నది. 1928 లో రష్యా జనాభా ఎంత ఎక్కువగా ఉంటే దేశానికి అంత మంచిదని భావించేది. రష్యన్లు గర్భనిరోధాన్ని హేళనగా చూసేవారు. అనేక విషయాలలో వారు కట్టుబాట్లు లేకుండా సంచరించేవారు. వివాహం పట్ల ఎవరికీ చెప్పుకోదగ్గ గౌరవం ఉండేదికాదు. రష్యాలో 'విడాకులకోసం పెళ్లి' అనేది అనాటి చలోక్తి.

ఇప్పుడు రష్యాలో ఎంతోమార్పు వచ్చింది. వైవాహిక జీవితం ప్రాధాన్యతనుబట్టి విడాకులు కఠినతరం చేయబడ్డాయి. సంతానానికి పట్టబద్రీత్యా రక్షణ లభిస్తున్నది. జనాభా అత్యధికంగావున్న రాజ్యాలకన్నా తక్కువ జనాభావున్న రాజ్యాలు సామర్థ్యవంతంగా వుండటంగురించి రష్యన్లు ఆలోచించటం ప్రారంభించారు.

జనాభా విషయంలో చైనా కీలకి గొల్పుతూ వుంటుంది. నేడు చైనా జనాభా 69 కోట్లకుపైగా ఉన్నది. 1980 నాటికి కొన్ని కోట్ల మంది జనాభా పెరుగుదలను అరికట్టకపోతే నేడు జనాభా దేశం యొక్క బలాన్ని పాలే అంశంగా భావించవక్కరలేదు. అయితే అమెరికా పెరాగైకన్నా శక్తివంతంగా ఉండటానికి కల కారణాలలో ఒకటి అమెరికా జనాభా ఎక్కువగా ఉండటం. కాని స్వయంగా తనంతట తానుగా జనాభాకు ఇదివరలో ఉన్నంత విలువ నేడు లేదు.

అందుకు భారత్‌ను ఉదాహరణగా తీసుకోవచ్చును. ప్రస్తుత జనాభా కన్నా 5 కోట్ల మంది తగ్గితే భారత్ ఇప్పటికన్నా శక్తివంతమైన రాజ్యంగా నిలబడగలదు. 5 కోట్ల మంది పెరిగినప్పటికన్నా అధిక శక్తి వంతంగా నిలబడుతుంది. కాని దురదృష్టవశాత్తు భారత జనాభా త్వరలో 5 కోట్లు పెరుగనున్నది.

పెక్కుగా ప్రభుత్వాలు విదేశ సహాయ కార్యక్రమాలను అతిముఖ్యంగా అంతర్జాతీయ సహకారం వివేకంతో యుండటంవల్ల ప్రయోజనం పొందుతూ వచ్చాయి. కాని ఇటీవల జనాభా పెరుగుదల ఈ సహాయాన్ని తగ్గించివేస్తుంది. ఈ ఒప్పందం ద్వారా ఇచ్చిన మొత్తం 470 మిలియన్ డాలర్లు. ఇందులో 55.9 కోట్ల రూపాయలు సహాయాన్ని వినియోగించుకొనే విషయమై నేడిక్కడ రెండు దేశాలకూ ఒక ఒప్పందం జరిగింది.

చైనా దురాక్రమణవల్ల దేశసమగ్రతకూ, స్వేచ్ఛకూ అపాయం ఏర్పడిన తరుణంలో భారత దేశానికి సహాయపడటం తన విధిగా తమ ప్రభుత్వం భావించిందని పశ్చిమ జర్మనీ రాయబారి జి. ఎఫ్. డకోలిజ్ ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం అన్నారు. భారతదేశ ఆర్థికాభివృద్ధి కృషిలో తమకు సహకరించడానికి ఇకముందు కూడా ఆసక్తితో పాల్గొంటుందని కూడా ఆయన అన్నారు.

ఈ ఒప్పందం ద్వారా ఇవ్వబడే మార్కులను దూర్కలా ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధికి, జర్మన్ భాగస్వామ్యంతో నడుస్తున్న వివిధ పరిశ్రమలలో ఉత్పత్తిని పెంపొందించేందుకు వలసిన ముడిపదార్థాలు వగైరా కొనేందుకూ, ప్రయివేటు రంగంలో పరిశ్రమలకు వలసిన యంత్రాల దిగుమతికి వినియోగిస్తారు.

పశ్చిమ జర్మనీ ఇంతవరకూ మన దేశానికి 342.43 కోట్ల రూపాయల మేరకు పరపతి కల్పించింది.

భారత సైనిక సంఖ్యాబలం హెచ్చింపు: చవన్ వెల్లడి

కాలానుగుణంగా శిక్షణపద్ధతిలో మార్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 12: ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మన సైన్యంయొక్క సంఖ్యాబలం తగు విధంగా హెచ్చింపబడుతున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్, పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులకు చెప్పినట్లు తెలుస్తున్నది. కాలానుగుణంగా సైనికశిక్షణకూడా పునర్వ్యవస్థీకరింపబడుతున్నదని ఆయన తెలిపారు.

పరిహద్దులను పటిష్టంగా రక్షించటానికి పిలైనంతవరకు సమస్త చర్యలు తీసుకుంటున్నామని రక్షణమంత్రి హామీయిచ్చారు. భారత సాయుధబలాలకు చేనుకటికంటే యిప్పుడు ఉత్తమ సాధన సంపత్తిని సమకూర్చటం జరిగిందన్నారు.

పరిహద్దు జిల్లాలకుచెందిన దాదాపు 20 మంది పార్లమెంటుసభ్యులు శ్రీ చవన్‌ను నేడు కలుసుకొని తమతమ ప్రాంతాల రక్షణ సమస్యలనుగురించి చర్చలు జరిపారు.

మాకే సైనికులను సక్రమంగా వినియోగించుకోవాలని యీ సభ్యులు చేసిన సూచనతో శ్రీ చవన్ ఏకీభవించినట్లు తెలుస్తున్నది. అయితే యీ విషయంలో వివరాలను తయారుచేయించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

పరిహద్దు జిల్లాల ప్రజల్లో ఒకవిధమైన విశ్వాసాన్ని కలగజేయటానికి గాను ఆ ప్రాంతాల్లో లోక్ సహాయక్ సేన శిక్షణ శిబిరాలను ఎక్కువగా ఏర్పాటుచేయటం జరుగుతుందనీ, యిది ద్వితీయ రక్షణ శ్రేణిగాకూడా పని చేస్తుందనీ రక్షణమంత్రి చెప్పారు.

పరిహద్దు లకుచేసిన ముఖ్యమైన రోడ్డు ఒక సమైక్యపాలక వ్యవస్థ ఆధ్వర్యంకిందికి తీసుకొని రావటం మంచిదని ఆయన సూచించారనీ, అయినా యీ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నదన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి పశ్చిమ జర్మనీతో డ్యాటు

470 మిలియన్ మార్కులు ఋణమిచ్చేందుకు ఒప్పందం

న్యూఢిల్లీ, డిసెంబరు 12: తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రస్తుత సంవత్సరానికి పశ్చిమ జర్మనీ ఇచ్చిన 470 మిలియన్ మార్కుల (55.9 కోట్ల రూ.లు) సహాయాన్ని వినియోగించుకొనే విషయమై నేడిక్కడ రెండు దేశాలకూ ఒక ఒప్పందం జరిగింది.

చైనా దురాక్రమణవల్ల దేశసమగ్రతకూ, స్వేచ్ఛకూ అపాయం ఏర్పడిన తరుణంలో భారత దేశానికి సహాయపడటం తన విధిగా తమ ప్రభుత్వం భావించిందని పశ్చిమ జర్మనీ రాయబారి జి. ఎఫ్. డకోలిజ్ ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం అన్నారు. భారతదేశ ఆర్థికాభివృద్ధి కృషిలో తమకు సహకరించడానికి ఇకముందు కూడా ఆసక్తితో పాల్గొంటుందని కూడా ఆయన అన్నారు.

ఈ ఒప్పందం ద్వారా ఇవ్వబడే మార్కులను దూర్కలా ఉక్కు ఫ్యాక్టరీ అభివృద్ధికీ, జర్మన్ భాగస్వామ్యంతో నడుస్తున్న వివిధ పరిశ్రమలలో ఉత్పత్తిని పెంపొందించేందుకు వలసిన ముడిపదార్థాలు వగైరా కొనేందుకూ, ప్రయివేటు రంగంలో పరిశ్రమలకు వలసిన యంత్రాల దిగుమతికీ వినియోగిస్తారు.

జాన్ గంథర్

[ప్రముఖ గ్రంథకర్త]

కొత్తదికాదు. ఇది ప్రజారోగ్య ప్రమాణం అభివృద్ధిపై అధికంగా ఆధారపడివున్నది. ఆయుర్దాయం పెంచి, సర్వసామాన్యంగా ప్రజారోగ్యాన్ని అభివృద్ధిపరిచే సమకాలీన వైద్య విధానాలు, డి. డి. టి., పారిశుద్ధ్య విధానాలను మనం కాలదన్నలేం. అయితే పెక్కు రాజ్యాలలో అధునిక వైద్యవిధానాలవల్ల మరణశాతం తగ్గుతూ వుండటం జనాభా సమస్యలోని చిక్కులకు మరొకదానిని జత చేస్తున్నది. నిజానికి మరణనిరోధం, గర్భనిరోధం ఒకనాణంలోని తిరగా, మరగా భాగాలు. ప్రజారోగ్యం, వ్యాధినిరోధక వైద్యశాస్త్రంలోనూ అభివృద్ధిగాంచిన కొద్దీ మనం గర్భనిరోధానికి ప్రాధాన్యత జరుపవలసియున్నది. కాని ఇది రాజకీయాలకు మించిన విషయం, మానవత్వానికి సంబంధించిన విషయం.

ప్రపంచ జనాభాలో సగంకన్నా ఎక్కువ మంది అనగా 300 కోట్ల మందిలో దరిదాపు 150 కోట్లమంది ఆకలివల్లకాని పోషక పదార్థాలులేని తిండివల్లకాని బాధపడుతున్నారు. చాలినంత ఆహారంలేక జీవితపర్యంతం గంటగంటకు ఆకలితో బాధపడేవారు నేడు బడుగుదేశాలలో సుమారు 50 కోట్ల మంది వున్నారు. బడుగుదేశాల్లో బతికే వయస్సు పిల్లల్లో సగంమంది చదువుకోవటంలేదు. ఈ నిరక్షరాస్యుల సంఖ్య 200 కోట్లు అనగా ప్రపంచజనాభాలో సుమారు 2/3 వంతు వున్నారు.

పెక్కుగా ప్రభుత్వాలు విదేశ సహాయ కార్యక్రమాలను అతిముఖ్యంగా అంతర్జాతీయ సహకారం వివేకంతో యుండటంవల్ల ప్రయోజనం పొందుతూ వచ్చాయి. కాని ఇటీవల జనాభా పెరుగుదల ఈ సహాయాన్ని తగ్గించివేస్తుంది. ఈ ఒప్పందం ద్వారా ఇచ్చిన మొత్తం 470 మిలియన్ మార్కులు. ఇందులో 55.9 కోట్ల రూపాయలు కాగలదు. ప్రస్తుతం ప్రపంచ జనాభా రోజుకు సుమారు 140000 మంది చొప్పున లేదా గంటకు సుమారు 6000 మంది చొప్పున పెరుగుతున్నది. ఇది చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగనంత ఎక్కువగా వున్నది. మరొక భయంకరమైన అంచనా ఏమిటంటే వచ్చే 600 ఏళ్లలో ప్రపంచజనాభా ఎంత పెరుగుతుందంటే ప్రతి

భారత్ అభివృద్ధికి ఇతోధిక సహాయం

మిత్రరాజ్యాలకు హారిమన్ విజ్ఞప్తి: 'చైనాదాడి అగ్నేయాసియాకు కనువిప్పు'

వాషింగ్టన్, డిశంబరు 12 :- భారత అభివృద్ధి కార్యక్రమం మరిచిపోకుండా కొనసాగాలంటే విదేశీసహాయం హెచ్చుగా కావలసివుంటుందని అమెరికా దూర ప్రాచ్యవ్యవహారాల సహాయ విదేశాంగమంత్రి శ్రీ అవెరెల్ హారిమన్ స్పష్టంచేశారు.

ఇంతకుముందు భారతదేశానికి సహాయంచేస్తున్న దేశాలన్నీ తమ సహాయ కార్యక్రమాన్ని విస్తరింపజేయాలని అమెరికా నున్న ప్రసంగించిన ఒక గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ హారిమన్ విజ్ఞప్తి చేశారు.

"ఇంతకూ, భారతదేశం కమ్యూనిస్టు నిష్పదవాన్నే ఎదుర్కొంటున్నదీ. ఆసియాయుద్ధరంగంలో నిలబడి పోరాటం సాగిస్తున్న భారతదేశానికి ప్రపంచంలో స్వాతంత్ర్య దేశాలన్నీ వారం వారం ఇతోధికంచేయదగిఉంది" అని ఆయన చెప్పారు.

భారతకు మరికొంత సహాయం యివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు బ్రిటన్ యిదివరకే సూచించిందనీ యింకా కొన్ని దేశాలు, దేశాలకూడా అదేవిధంగా చేశాయనీ అమెరికా సహాయవిదేశాంగ మంత్రి తెలిపారు. జపాన్, పశ్చిమ జర్మనీ, ఇటలీలాంటి యితర దేశాలు కూడా తాము చేస్తున్న సహాయాన్ని హెచ్చిస్తాయనే ఆశిస్తున్నానన్నారు.

అగ్నేయాసియాలోని రాజకీయ పరిస్థితిపై కమ్యూనిస్టు చైనా దాడులు ఎలాంటి ప్రభావాన్ని కలిగించిందీ వివరిస్తూ, చైనా కమ్యూనిస్టుల దురాక్రమణకూర్చునే వారితో మమాదానికి రావటం సాధ్యమని భావించిన వారందరికీ వారి దురాక్రమణ అర్థం కనువిప్పు కావాలన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి సంబంధించిన ఒకప్రశ్నకు సమాధానం ఆయన అధ్యక్షమైన సమస్యలో భారత పాక్ ప్రభుత్వాలు కాశ్మీర్ పరిష్కారానికి ఆమోదించిన ఒప్పందాలు తీరాలని ఆశించారు కాబట్టి దీనిపై తీరాలని ఆశించారు. ఆయుధాలు సరఫరాచేయటం ఆపివేయటానికి ఒక మార్గాన్ని కనుగొనటానికి ప్రయత్నిస్తున్నానని ఆయన చెప్పారు.

వీరకాల యుద్ధానికి చైనా అసమర్థం

ఆర్థికపరిస్థితి అధ్వాన్నం అవడమే ఇందుకు కారణమట

ఫిలడల్ఫియా, డిశంబర్ 11 :— చైనాఆర్థికపరిస్థితి అధ్వాన్నంగా వున్నదనీ, అందువల్ల ఆదేశం దీర్ఘకాల యుద్ధానికి అసమర్థమనీ విదేశీరక్షణ అమెరికాలోని విదేశాంగవిధాన పరిశోధకసంస్థవారు ఒక నివేదికను ప్రకటించారు.

డా॥ వై. ఎల్. పు. ఆధ్వర్యంలో రక్షణ, రాజనీతిజ్ఞులు ఈ పరిశోధన చేశారు. తమ నివేదికలో ఆయన ఇంకా ఇట్లా అన్నారు: "దీర్ఘకాలం యుద్ధం చెయ్యాలంటే చైనా తన సాయుధబలాలను అధికం చేసుకోవాలి. అది అట్లా జరగాలి అంటే, మామూలు అవభాకు అవసరమయ్యే దానికి బదులు ఎన్నో రెట్లు అధికంగా ఆహారోత్పత్తిని, ఇతర సామగ్రులను ఉత్పత్తి చేసుకోవాలి. మరిచైనాలో మామూలు జనం అవసరాలే తీరడంలేదు. అటువంటి పరిస్థితిలో సైన్యం అవసరాలను తీర్చాలంటే, అది అసాధ్యంఅవుతుంది. ఉత్పత్తంతా సైన్యానికి ఉపయోగిస్తూ రమకున్నా, అందువల్ల దేశంలో కరవులో ఇప్పటికన్నా, అసంతృప్తి అధికమై పోతుంది. అది చైనాకు ఇష్టమైన పనికాదు.

డా॥ వు తమ పరిశోధనలో 1957 నుంచి చైనా ఆర్థికంగాఎట్లా దెబ్బతింటున్నది పోపతికంగా వివరించారు. 1958-59 తర్వాత నుండీ 1960-61 లోగా చైనా జాతీయ ఉత్పత్తి 30 శాతం పడిపోయిందని ఆయన తేల్చారు.

— యు.పి.)

6700 గ్రామాల గంజాయి పట్టుబడి

రాజమండ్రి, డిశంబరు 11 : రాజమండ్రి ఏజన్సీ ప్రాంతాలలో గంజాయి పట్టుకున్నారు. ఈ సంవత్సరంలో ఆరు టన్నుల ఏజన్సీ ప్రాంతాలనుండి రక్షితపు యింగు పోలీసులు పట్టారు. దర్యాప్తు ఇంకా సాగుతోంది.

మిగ్ విమానాల సప్లయికి పరతులు

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిశంబరు 12 : రష్యా సప్లయిచేస్తున్న మిగ్ విమానాలను ఏ పరతులపై సరఫరా అవుతున్నదీ తెలుసుకోడానికి రాజ్యసభలోని ప్రతిపక్షాల సభ్యులు ప్రయత్నించి విఫలులైనారు. ఈ విషయాలు చెప్పడం "ప్రజల భద్రతకు మంచిదికాదు" అని రక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ కొత్తా రఘురామయ్య వీరికి చెప్పారు.

శ్రీ వాజ్ పేయీ : అధ్యక్ష (శ్రీ రఘురామయ్య) ప్రశ్నను దాటి వెళ్ళాలని చూస్తున్నారు. మనకు వస్తున్న మిగ్ విమానాలను యుద్ధ అవసరాలకు వినియోగించుకోవచ్చునో లేదో తెలుసుకునే అధికారం మాకు లేదా? జాతీయ సంకటంలో ప్రధానమంత్రి పార్లమెంటులో మాట్లాడుతూ "ఏ విమానాన్ని అయినా, ఆయుధాన్ని అయినా మన ఇష్టం వచ్చినట్లు వాడుకునే సంపూర్ణ స్వేచ్ఛ మనకు ఉన్నద"ని చెప్పారు. ప్రభుత్వం ఇప్పుడు తన విధానాన్ని మార్చుకున్నదనిగా, సోవియట్ యూనియన్ కొన్ని పరతులు పెట్టిందని కాని భావించవచ్చునా?

శ్రీ రఘురామయ్య: ప్రధానమంత్రి చేసిన ప్రకటనకు భిన్నమైనదంగతి వాకిమీ తెలియదు.

ఆ తరువాతి జి. ఎస్. పి. నాయకుడు శ్రీ గంగాధరన్ నిష్టా మల్లీ అదేప్రశ్న వేయగా ప్రధానమంత్రి ప్రకటన ఇంకా నిల్చిఉన్నదా? అని అడిగారు. శ్రీ రఘురామయ్య ఈ ప్రశ్నకు సమాధానంగా "ప్రధానమంత్రి చెప్పినదానికి భిన్నమైనదంగతి వాకిమీ తెలియదు" అని తేల్చారు.

శ్రీ ముల్కా గోవిందరెడ్డి అడిగిన ప్రశ్నకు సభాపతి డా॥ జాకీర్ హుసేన్ సమాధానమిస్తూ 5 అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. అంతేకాకుండా మిగ్-21 విమానాల ఉపయోగం పరిమితంగా ఉంటుంది. కొబట్టి సోవియట్ యూనియన్ [illegible] మిగ్-21 విమానాలు బదులుగా మిగ్-23 విమానాలను తయారు చేయడంలో ప్రభుత్వం సోవియట్ యూనియన్ సహాయం అర్థిస్తుందా? అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

మిగ్-21 విమానాలు తక్కువ తీసుకోవాలని ఇప్పటికే ఖరారయినట్లు ఇప్పటికీ, ఆ విమానం అంతర్జాతీయంగా రెండు సమస్యలు ఉన్నాయి. ఇప్పుడు పనిచేస్తున్న ఇంజిన్ పనిచేయదని తెల్పిన పంగతి నిజమేనా అనికూడా శ్రీ గోవిందరెడ్డి అడిగారు.

శ్రీ రఘురామయ్య: గౌరవ సభ్యులు కొన్ని అంశాల వివరాలు కోరుతున్నారు. వాటినిగూర్చి నన్ను వరి చేయవద్దని అర్థంచేసుకోవలసిందిగా సభకు విన్నవిస్తున్నాను.

శ్రీ ఫరీద్ అన్సారీ: ఈ విమానం పాతదికంటా; కొత్తరకం దా; లేక చైనాకు ఉన్న విమానాల వంటదా?

సభాపతి: మనం అనవసరంగా పత్తిడి చేస్తున్నామని నాకు అనిపిస్తోంది. ఇంతవరకూ రాబట్టిన పరూ చారంతో అగవచ్చును.

అంతకుముందు శ్రీ ముల్కా గోవిందరెడ్డి అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు పరూ దానంచేయగా ఆ విమానాన్ని భారతీయ ఇంజిన్లు ఇప్పుడు తీసివేసి మార్చేశారు, దానిని ఎన్నుకోవటం జరిగిందని శ్రీ రఘురామయ్య చెప్పారు. ఆ ఇంజిన్లు అందజేసిన నిర్దిష్ట వివరాలను బయటపెట్టడానికి వీలుకాదన్నారు. ఈ రకం విమానాలు తయారు చేయడానికి మహారాష్ట్రలో ఒక కర్మాగారం, ఒరిస్సాలో మరొక కర్మాగారం పెట్టాలని పంకల్పించినట్లు తెలియజేశారు.

శ్రీ ఎ. డి. మణి. ఈ పథకం అనుకున్న ప్రకారమే అమలు అవుతుందని మేము ఆశిస్తున్నాము. నాకు అందిన సమాచారం కూడా అందుకు అనుగుణంగానే ఉన్నది. అయితే ప్రధానమంత్రి ఇది వరకే చెప్పినట్లు ఈ నెలలో పరిశీలన అవుతాయనుకుంటున్న విమానాలు కొంత ఆలస్యంగా చేరవచ్చు.

శ్రీ వి. డి. ఘోర్పడే: అనుకున్న ప్రకారం జరిగితే భారతదేశంలో మొట్టమొదటి విమానం ఎప్పటికి తయారు అవుతుంది.

శ్రీ రఘురామయ్య: ఇంకా కొంతకాలం పట్టవచ్చు.

సభాపతి: ఇంకా ఫ్యాక్టరీ లేదు. నిర్మాణం కొనసాగుతోంది. మరి ఉండాలి మరి.

మిగ్ విమానాలను బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన కర్మాగారంలోనే ఎందుకు తయారు చేయకూడదు? అని శ్రీ గోవిందరెడ్డి ప్రశ్నించగా శ్రీ రఘురామయ్య ఇలా చెప్పారు. బెంగుళూరులో ఇప్పటికే హాకర్ హంటర్ 24 విమానాల అభివృద్ధికి పూనుకున్నాం. అది పూర్తయ్యాక మిగ్-21 విమానాలను తయారు చేయడానికి ఆలోచిస్తాం.

పరశురామకుండం యాత్రకు అంతరాయం

కాఠ్మాండూ, డిసెం 12: నేపాలులో ప్రస్తుత కల్లోల పరిస్థితివల్ల ఈసారి పరశురామకుండానికి యాత్రికులు లేకుండా పోయింది.

పరశురామకుండం తీర్థానికి ప్రతి సంవత్సరం వసంతపంచమినాడు ఏప్రిల్ నెలలో హిందువులు ఈ 'పరమపుణ్యస్థలానికి' యాత్రచేయటం పరిపాటి.

తత్రత్యులను పూర్తిగా పరిసర్యటానికి 21 రోజులు ప్రయత్నించినమీదట, పరశురామునికి పరితాపం కలిగిందట. అంతట ఆయన పాపపరిహారార్థం తపస్సు చేయ నిశ్చయించుకోవాడట. ఆ ప్రదేశం బ్రహ్మపుత్రానదికి ఉపనది అయిన లోహిత నదిలో గల ఈ కుండంలో ఆయన స్నానంచేసి, శుచి అయినాడని ప్రతీతి.

స్కైబోట్ రాకెట్ పథకానికి స్వస్తి

లండన్, డిసెం 11 : అమెరికా తన స్కైబోల్ట్ రాకెట్ కార్యక్రమాన్ని పరిమించే ఉద్దేశంలో వున్నట్లు అమెరికా రక్షణమంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా బ్రిటన్ రక్షణ మంత్రి శ్రీ పీటర్ థోర్నీక్రాఫ్టకు తెలియజేశారని నమ్మదగియున్న వర్గం వారొకరు చెప్పారు.

దేశీయాంగమంత్రి పర్యటన

న్యూఢిల్లీ, డిశంబరు 11 : డిశంబరు మూడవతేదీన దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పశ్చిమ భారతదేశంలో పర్యటనకు బయలుదేరగలరని తెలుస్తున్నది.

జర్నలిస్టుల సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 12 : పత్రికా రచయితల చట్టము సవరణబిల్లును రాజ్యసభ రెండురోజుల చర్చ అనంతరము ఆమోదించింది. ఈ బిల్లును లోక్‌సభ పూర్వమే ఆమోదించింది.

డా॥ డి. ఎస్. రాజు పర్యటన

హైదరాబాదు, డిశంబరు 11:— కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి డా॥ డి. ఎస్. రాజు ఈ నెల 20వ తారీఖు తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో పర్యటిస్తారు.

రాష్ట్రమంతా ఏకశాసనం

క్రింద మోటారు పన్ను

రవాణాశాఖమంత్రిచే బిల్లు ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 12 : కార్మిక, రవాణాశాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఇవాళ శాసనసభలో సభవారి పరిశీలనకు నిమిత్త 'ఆంధ్రప్రదేశ్ మోటారు పన్ను విధింపు చట్టము'ను ప్రతిపాదించారు. రాష్ట్రంలో మోటారు వాహనములపై పన్నువిధింపుకు సంబంధించిన శాసనముల క్రోడీకరణ ఈ బిల్లు లక్ష్యముగావుంది.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ గురుమూర్తి ఇలా చెప్పారు: "ప్రస్తుతము రాష్ట్రంలో మోటారు వాహనములపన్నుపై విధింపుకు సంబంధించిన మూడు శాసనాలు అమలులో వున్నాయి. అంధ్రలో 1931 సంవత్సరంలో మోటారు వాహనములపన్ను చట్టము, తెలంగాణా ప్రాంతములో 1955 సంవత్సరపు చట్టము అమలులో వున్నాయి. 1955 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల (ప్రయాణీకులు, సరకులపై పన్ను విధింపు) చట్టము రాష్ట్రమంతటా అమలులో వుంది. వివిధ ప్రత్యేక పరిస్థితులవల్ల పన్నును కలిపివేసి రాష్ట్రమంతటా ఒకే విధమైన పన్ను విధింపు ఉండేటట్లు చేయాలని ప్రభుత్వము నిశ్చయించింది. కార్మికోద్యమము, అభివృద్ధి రవాణా అభివృద్ధి మండళ్లకూడా రాష్ట్రమంతటికీ ఒకే శాసనమువుంటే మంచిదని పలువురన్నారు. ఇప్పుడు అమలులోవున్న చట్టాలలో [illegible] తొలగించి, పన్ను ఎగవేతకు [illegible] అవకాశాలు [illegible] జరిగింది.

ఈ బిల్లులో 19 పరిశులు, రెండు అనుబంధాలు వున్నాయి. మూడు కాలాలు, అందుకు సంబంధించిన షెడ్యూలులో పన్నువిధింపు గరిష్ఠ పరిమితి ఇవ్వబడింది. ఈ బిల్లు ద్వారా పన్నును హెచ్చించడంలేదు. అంధ్రలో ఆంధ్ర ప్రాంతములోని గరిష్ఠ రేటును ఈ శాసనములో గరిష్ఠ పన్నుగా నిర్ణయించబడింది. ప్రయాణీకుని సీటు ఒకటింటికి రు 67 గరిష్ఠ రేటుగా వుంది. వ్యక్తులను, ప్రాంతాలను మినహాయించుటకు ప్రభుత్వానికి అధికారము ఇచ్చేవిషయం 9వ కాలములో వుంది. ఈ పరిశ్రమకింద స్వంతానుకూలనులు త్రివ్వుటకు ఉపయోగించే వాహనాలను మినహాయించుటకు అవకాశము వుంది. ఈ బిల్లుద్వారా కొన్ని వాహనాలు ప్రయోజనాలు యజమానులకు కలిగిస్తున్నాయి. పన్ను విధింపు చెల్లింపులో యజమానుల ఇబ్బందులను తీర్చేందుకు లగిస్తున్నది. సమీకృత రేటును నిర్ణయించివలసిందిగా అదాయం కోల్పోయే అవకాశము కూడా లేదు."

కొలంబో సభలో ఏకాభిప్రాయం

కొలంబో, డిసెంబరు 12 : ఆరు దేశాలు సమావేశం చేయనున్నట్లు ప్రకటనపై సమాధానం కుదిరిందని ఈ ఉదయం రహస్య సమావేశానంతరం కొలంబో రేడియో రాజ్యాధిపతి సిహనాక్ రాకుమారుడు చెప్పారు.

మధ్యాహ్నం 3 గంటలకు మళ్ళీ రహస్యసమావేశం జరుగుతుందనీ, సాయం తం 7 గంటలకు బహిరంగ సమావేశం జరుగుతుందనీ తెలిసింది.

అందరికీ సమ్మతమైన ప్రకటనలోని అంశాలేమిటో ఇంకా వెలికిరాలేదు.

సిహనాక్ రాకుమారుడు, రాత్రి శ్రీలంకప్రధాని చేసిన విందులో ప్రసంగిస్తూ ఈ సమావేశంలో పాల్గొంటున్నవారంతా శాంతి సంధానకు చేయగలిగినంతా చేయటానికి కృతనిశ్చయులు వున్నారనీ, ఇందులో తరతమాలేమీ లేవనీ, బాండుంగ్ సిద్ధాంతాలను పునరుద్ఘాటించాలనే అభిలాష అందరికీ సమానంగా వున్నదనీ, ఆసియా సంఘీభావానికి ప్రబలసమాదరం ఏర్పడిన పరిస్థితిలో ఇది తమకందరికీ నిజమైన సంతోషాన్ని కలిగించిందనీ అన్నారు. అంగుళకేత తమంతాకలిసి రూపొందించబోయే పథకాలు ఎలాగో ఏవిధంగా పోరాడవలసినదీ తెలియజేయటానికి ఈ సమావేశానికి ఒక విశేష ప్రతిపత్తి వుంటుందనీ, ఏకూటమికీ కొందరాదనే దృఢనిశ్చయంతో వున్నామందరూ భవిష్యత్తును ఆశాభావంతో కీర్తించగల అవకాశాన్ని అది కలిగిస్తుందనీ కూడా ఆయన అన్నారు.

ఏటి ఆదివారపు సమావేశం ప్రారంభం కావటానికి ముందు వాతావరణం నిశ్శబ్దవాతావరణం కనిపించింది. ఆరు దేశాలూకలిసి అరబ్ రిపబ్లిక్కు, ఇండోనీషియాగూ, బర్మాలతో విడివిడిగా చేసిన ఉపసంఘం నిన్న ప్రొద్దుపడి గంటలనుంచీ సాయంత్రం 4 గంటల వరకూ సుదీర్ఘచర్చలు సాగించినా ఏకాభిప్రాయం కుదిరినట్లు కనిపించలేదు

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలల జాతీయం

ప్రతిపక్షుల ప్రశ్నల వర్షం : మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 10 : ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలను ప్రభుత్వం తీసుకునే విషయం మీద ప్రతిపక్ష సభ్యులు నేడు శాసనసభలో ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి అడవుల మధ్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఏ పాఠశాల యాజమాన్యాల వారైతే బచ్చికంగా తమ పాఠశాలలను ప్రభుత్వానికి స్వాధీనం చేస్తారో అట్టి పాఠశాలలను సరిగా నిర్వహించబడని పాఠశాలను మాత్రమే ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. మంత్రి చెప్పినది ప్రభుత్వం ప్రకటించిన విధానానికి విరుద్ధంగా ఉన్నదని, ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలవారు పాఠశాలను బచ్చికంగా స్వాధీనపరిచే సమస్యే లేదని, స్వైచ్ఛేచ్ఛగా నడపబడుతున్న ప్రాథమిక పాఠశాలన్నిటిని తీసుకునేందుకు చట్టంలో ప్రభుత్వాని కధికార మివ్వబడినదని ప్రతిపక్ష సభ్యులు వాదించారు. ఈ సమస్యపై అర్ధగంటసేపు చర్చకు అవకాశ మివ్వాలని కూడా ఒక సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు కోరారు.

సభ్యుడు తనను లవగదిలో పిలుచుకొని, ఈ విషయంపై అర్ధగంటసేపు చర్చ అవసరమనే అభిప్రాయం తనకు కల్గితే ఆదుకు విజ్ఞప్తిని సరిక్రిస్తానని సభాపతి చెప్పారు.

అంతకుముందు శ్రీ జె. లక్ష్మీనరసయ్య చౌదరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, గుంటూరుజిల్లాలో 246 ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలను ఇంకా ప్రభుత్వం తీసుకోలేదని, ప్రభుత్వానికి బచ్చికంగా స్వాధీనపరచేందుకు ఏ స్కూళ్లు యాజమాన్యాలవారు తమ యిష్టతను వెల్లడించారో ఆ పాఠశాలను తీసుకునేందుకు ఇత్తర్వులు ఈవరకే జారీచేయబడినవని, 1956 ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల చట్టం నిబంధనల ప్రకారం మిగతా పాఠశాలలు కూడా క్రమేణా ప్రభుత్వం తీసుకోబడుతవని మంత్రి చెప్పారు. పాఠశాలలు సక్రమంగా నిర్వహించబడనప్పుడు యాజమాన్యాలవారు బచ్చికంగా స్వాధీనం చేసినప్పుడు మాత్రమే పాఠశాలలు తీసుకోబడుతున్నవని గనుక ఈ పాఠశాలను తీసుకోవడం — ఏ తేదీనాటికి పూర్తవుతుందో బచ్చికంగా చెప్పడం సాధ్యం కాదని కూడా మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు చెప్పారు.

శ్రీ జె. లక్ష్మీ నరసయ్య సమాధానమిస్తూ, 1962 లో రాష్ట్రంలో 24 హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలు, 126 మాధ్యమిక పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయబడినవని, యీ అప్‌గ్రేడింగ్ పాఠశాలను తనిఖీచేసి అదికారుల రిమార్కులు ఆధారంగా జరుగుతుందని మంత్రి చెప్పారు. మాధ్యమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు 8 వ తరగతిని ప్రారంభిస్తే ఆ తరగతిలో కనీసం 20 మంది విద్యార్థులుంటారా, 8 వ తరగతిని ప్రారంభించడం అవసరమేనా, భవనం, పరికరాలు, ఆటస్థలాలు వెంటనే అభివృద్ధిలో ఉన్నవా అన్న విషయాలు పరిశీలించబడుతవని, పాఠశాలలో అధికార్లు, వ్రాసిన రికార్డులు కూడా పరిశీలనలోకి తీసుకోబడుతవని చెప్పారు.

ఎయిడెడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డ్యూటీ అలవెన్సు యింతకుముందు ఉండేవి లేదు. ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల విషయంలో ప్రధానోపాధ్యాయులకు డ్యూటీ అలవెన్సు యివ్వడం ప్రభుత్వ ఉత్తర్వులకు (స్టాండింగ్ ఆర్డర్లకు) విరుద్ధము కూడా నని మంత్రి చెప్పారు. ప్రైవేటు యాజమాన్యం క్రింద యింకా 1559 పాఠశాలలున్నవని, వాటిని ఇంకా ప్రభుత్వం తీసుకోలేదని ఆంధ్ర ప్రాంతంలోని ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలన్నిటిని ప్రభుత్వం తీసుకున్నట్లేనని, తెలంగాణాలోని ప్రాథమిక పాఠశాలలన్నిటిని ప్రభుత్వమే నడుపుతున్నది గనుక ప్రాథమిక పాఠశాలల జాతీయంచేసే పథకం తెలంగాణా ప్రాంతానికి విస్తరించబడలేదని శ్రీ జి. సి. కొండయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ పి. వి. రమణుకు జవాబిస్తూ, లోకల్ బోర్డు అథారిటీస్ క్రింద పనిచేసే ఉపాధ్యాయసిబ్బంది విషయంలో — వర్తిసు నిబంధనలను, ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంచుకునే పద్ధతి వేతనాలను క్రమబద్ధం చేస్తూ వర్తిసు నిబంధనలను జారీచేసే అధికారము లేదని ప్రభుత్వానికి సలహా ఇవ్వబడినదని మంత్రి చెప్పారు.

* * *

1960—61, 61—62 లో అమ్మకం పన్ను అప్పెల్లేట్ ట్రిబ్యునల్ ముందు, క్రమంగా 497, 565 రివిజన్ పిటిషన్లు పెండింగ్‌లో ఉండినవని, వాటిలో సంవత్సరానికి మించి పెండింగ్‌లో ఉండినవి 94, 168 పిటిషన్లు మాత్రమే నని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ వి. గోపాలకృష్ణయ్యకు తెలియజేశారు.

* * *

దారావు రాష్ట్రంలోని అన్ని తిల్సాలలో లమువరిశ్రమల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని పరిశ్రమల మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ పి. శ్యామసుందరరావుకు తెల్పారు. 7 పారిశ్రామిక వాడల నిర్మాణము పూర్తయిందని, కేటాయించిన భవనాలను కొలుదారులు ఆక్రమించుకున్నారని, చందూలాల్ బారాదారి వద్ద నిర్మించే పారిశ్రామికవాడ నిర్మాణము పూర్తికానున్నదని, పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరులో పారిశ్రామికవాడను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన విరమించుకోబడినదని మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య చెప్పారు. ఆంధ్ర ప్రాంతంలో జిల్లాం తయారుచేసే సహకారసంఘాలు 564, నీరా సంఘాలు 486, ఈ నీరా సంఘాల క్రిందకురాని గీత పనివారు దాదాపు 10554 మంది ఉన్నారని శ్రీ వి. కె. దాట్లకు చెప్పారు.

గుంటూరు ఆస్పత్రి సంఘటనపై ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 5: గుంటూరు ఆస్పత్రిలో పనిచేసే ఒక వైద్యుడు వైద్యం చేయించుకోవటానికివచ్చిన ఒక విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణ వచ్చిందని, ఈ విషయంలో కోర్టు విచారణ జరుగుతున్నదని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్, శ్రీ జగన్నాథం ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగింది.

టెర్రోజనరేటర్లు

హైదరాబాదులో విద్యుత్‌కొరతను ఎదుర్కొనటానికి తలా 11 మె. వాట్ల విద్యుత్తునిచ్చేవి రెండు టర్బో—విద్యుత్తునిచ్చే యంత్రాలను సెంకెల్లాబానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, అటువంటివి నాలుగు సంపాదించటానికి భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని, అందులో రెండు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడతాయని, అవి 6 నెలలలోగా అందుతాయని నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి శ్రీ గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిచ్చారు.

రాజకీయ ఖైదీలకు సాకర్యాలు

జైళ్లలో రాజకీయ ఖైదీలకు డెటిన్యూలకు సౌకర్యమైన వసతిసౌకర్యాలన్నీ చేయబడుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి తెల్పారు.

శ్రీ యం. రామారెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రెవెన్యూ మంత్రి శ్రీ పుల్లారెడ్డి సమాధానమిస్తూ మాట్లాడారు. ప్రభుత్వతీర్పులో పరీక్షకు ఇవామలు కూర్చిడేటేపి నీలవుం జేయకూడదని, వాటిని 1974 ఇవాముల రద్దు పట్టణంనుంచి మినహాయించారని చెప్పారు. అయితే ఇప్పటికి ఇవాములను రద్దుచేసి వాటిని విభజించి కూర్చడానికి 1967 లో ఉత్తర్వులిచ్చబడినవని, దరిమిలా పట్టణంనుంచి మినహాయింపులు ఇవ్వబడిన ఇవాముల విషయమై పునరాలోచించి కొనసాగించే విధ్యత్వ పర్యవేక్షణ చేయాలని చెప్పడం జరిగిందని వెల్లడించారు.

ఉరయగిరి పర్వతాలలో మూలికలు

నెల్లూరు జిల్లా ఉదయగిరి కొండలలో కొన్నిరకాల మూలికలు కృత్రిమ గాలను తుద్రూపలో లేదో పరీక్షించేందుకు ఒక సంస్థను భారత ప్రభుత్వం నియమించిందని భారత ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీ కుటుంబరావు తెలియజేశారు.

మిట్టా, కాసు-మూసి, గోదావరి ఇంటి మూలికల పాలనా ప్రాంతం కనుగొనేందుకు రాష్ట్రప్రభుత్వం ఏ పుణులు సంస్థను నేర్పుంటారో అని అడగగా కేంద్రమే నియమించింది గనుక ప్రత్యేక అవసరంలేదని చెప్పారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు సౌకర్యం

యుద్ధసేవకు పిలుపబడిన తిమ్మ పిల్బంధిని ప పే లో ఉన్నట్లుగా భావించి తీసేము. అలవెన్సులలో పుజే నేడ్యా చెల్లించాలని ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంకు డైరక్టర్లు మండలి నిశ్చయించింది. యుద్ధమునుండి తిరిగి జాబితా మరల ఉద్యోగాలు కూడా హామీ ఇచ్చారు.

నల్గొండ విద్యార్థుల పస్తు విరాళం

విద్యార్థియూనియన్ ప్రారంభోత్సవము సందర్భమున నల్గొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా పరిషత్ సీనియర్ సభ్యులు శ్రీ జి. ఎస్. రెడ్డికి ఆ రోజు పస్తులుఇచ్చారు. వారిని కేలం వెయ్యి గా వచ్చిన రూ 474-50 లను రక్షణ నిధికి జమకట్టారు. ఒక వారింజపండును పేలం చేయగా రూ 86 లు వచ్చింది. పాఠశాల విద్యార్థులు ఇదివరకు ఇచ్చిన పండగా రూ 800 ఇచ్చారు. వీటికు శ్రీ ఎ. రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

వెలుగుపల్లి గ్రామస్థుల ధాన్యం విరాళం

మహబూబ్‌నగర్ తాలూకా వెలుగుపల్లి గ్రామస్థులు బహిరంగ సభ చేసి పెద్దదొరల దౌర్జన్యమును ఖండించారు. జాతీయ రక్షణనిధికి 160 బస్తాల ధాన్యము ఇవ్వాలని నిశ్చయించారు. శ్రీ బుచ్చిరెడ్డి రూ 20 లు ఇచ్చారు. శివన్నగూడెం గ్రామస్థులు రూ 500 ల విలువగల ధాన్యం ఇచ్చారు.

ప్రతిపోలీసుస్టేషన్‌లో పయోజనులకు శిక్షణ

అస్సాం ప్రభుత్వ నిర్ణయం

గౌహతి, నవంబరు 30 : అస్సాం రాష్ట్రంలోని పోలీసుస్టేషన్లన్నిటి అయా ప్రాంతాలలో శిక్షణపొందగోరుతున్న పయోజనులకు డిశంబరు మొదటివారంనుండి 'ఫీల్డ్ డ్రిల్లు' స్క్వాడ్‌డ్రిల్లుల్లో శిక్షణయివ్వాలని అస్సాం ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికారి రీత్యా వెల్లడయింది.

ఇటీవల బాగ్దాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక ఉత్సవంలో మద్రాసు హైకమిషనరు శ్రీ అబ్దులా అల్‌బదారీతో ఇరాక్ ప్రధాని, సర్వసేనాని అయిన మేజర్ కరీం కాసీం కరచాలనం చేస్తున్న చిత్రం. —యు. పి. ఐ.

చైనా కుతంత్రాలు

ఫుట్ హిల్స్ చేరుతున్న డోగ్రా అధికారి అనుభవాలు

కేడ్ ఫూర్, డిసెంబరు 9: చైనా సైనికులు పన్నిన కుతంత్రాలనుగురించి ఇరవయ్యవ రోజే ఏరియా ఎలార్మ్ టజాంగ్, బోండీలా మధ్య జరిగిన పోరాటంనుండి తిమ్మ స్థితిలోకి పరిక్షీణించి ఫుట్ హిల్స్ చేర్చిన డోగ్రాలఅధికారి వెల్లడి చేశారు.

చైనా సైనికులు అయుధాలు మందుగుండు సామగ్రి తిప్పించి బయట కొండ పైభాగాన ఉన్న ఇంటి తీసుకుని వెళ్ళిన వారని వారి ఇంట కంచరిగాడీలు ఆహార పదార్థాలను, అదనపు మందుగుండు సామగ్రిని తీసుకుని వెళ్ళినవి వారింటి పోర్టర్లు కూడా ఉండేవారని డోగ్రాల అధికారి మేజర్ భుల్లార్ తెల్పారు. చైనీయులు భారత సైనికులు వేసు పడేటట్టు బంగ్ యోగా ఫారాలను రచించారని వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నప్పుడు ఎలా గైనా భారత సైనికులను దగ్గరకు రప్పించేలా చేయాలని కితివిధాలా ప్రయత్నించేవారని మేజర్ తెల్పారు. భారతసేవలను మాకి వారు అధికారి హిందీలో 'లుపై కోరుతే కొల్పుకండి' అని అరిచేవారని భారత సైనికులు ఇందుమీదుగా అందర్కీ హిందీ నమ్మకాన్ కొట్టి వారు ఆమాటలు పెడ్డ అక్కడకొంచం ఉన్నవి వ కొంచం ఈ పారి వారి అంటలంలో డోగ్రాలను ఇంకా ఎలా పెడదామని ఉన్నదని తీసుకు వెళ్ళి పేలుళ్లు కొల్పుతూ ఉండేవారని వారు చెప్పారు. హిందీలో నూటా డెబ్బైమంది సమాధానం రాకపోతే చైనీయులు ఇతర భారతభాషల్లో ముఖ్యంగా తమిళంలో ఈ విధంగా పలుకుతారని చెప్పినారు.

పదకొండు రోజు చైనీయుల ఆకస్మిక దాడి కొనసాగినప్పుడు డోగ్రాలు వెనక్కి వెళ్లారు. కొండలు మధ్యకల పోర్టులు భారు చేసుకున్నారు. చైనీయులు మెల్లగా కొలగుస్తూ, భారత సైనికుల మాదిరి యూనిఫారాలను వేసుకున్నారు. హిందీలో మాట్లాడి మోసగించటానికి వారు ప్రయత్నించినప్పటికీ డోగ్రాలు లక్ష్యపెట్టక యుద్ధ నినాదం చేశారు. దాంతో చైనీయులు అక్కడ నుంచి జారుకున్నారు.

యుద్ధానికి వెనుకాడే చైనీయులు

పెద్ద ఎత్తున యుద్ధం జరపటానికి వారు ఎప్పుడూ తటపటాయిస్తూనే ఉంటారని ముఖ్యంగా పరిస్థితులు అనుకూలంగా లేనట్టు తోచినప్పుడు యుద్ధంలోకి రారని ఈ లక్షణాలన్నీ డేరాంగ్ ప్రాంతంలోని మనపోస్టులు కదిలివచ్చేంతవరకు వారిని ఆగిపోయేటట్టు చేయగలవని మేజర్ తెల్పారు. భారతసేవలను మాకి వారు అధికారి హిందీలో 'ఘ